VISALAANDHRA' VIJAYAWADA'-Phone No. 378

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం A 193

విశాలాంధ్ర

సంపుటి 4 ★ విజయవాడ: గురువారం మార్చి 8; 1956 ★ సంచిక 318

పశ్చిమ రాజ్యాల విదేశాంగ విధానం
ఫ్రెంచి విదేశాంగ మంత్రి తీవ్ర విధేయం
కరాచీ, మార్చి 7
పశ్చిమ రాజ్యాలు యీ మధ్య అనుసరిస్తున్న విదేశాంగ విధానంతో తాను తీవ్రంగా విభేదిస్తున్నానని, ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఆంటనీ పీనే నేడు అన్నారు. "పోలండ్ జేళ్లు మరా క్రమణయోగ్యం గనిచిపోయింది. శాంతియుత సహజీవనయుగంలోకి అవి ప్రవేశించాయి" అని కూడా పీనే అన్నాడు.

ఒలిమి గల్గితే కలిమిగలదోయి
ఒలిమిదొందను పాలు మూలమోయి
మేలు రకం పాలు దొరకుచోటు
మీ మొగల్రాజపురం కో-ఆపరేటివ్
పాల సరఫరాసంఘం, మొగల్రాజపురం.

'ఇక ఆంధ్రప్రజల సర్వతోముఖాభివృద్ధికి కలిసిపాటుపడదాం'

విశాలాంధ్ర నిర్ణయానికి హర్షం తెలుపుతూ తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గ ప్రకటన

ఆంధ్ర కోస్తాలో సూపె గనులు

★★

రష్యన్ నిపుణులు కనిపెట్టినట్లు ప్రజాసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 7

ద్వితీయ ప్రణాళికా కాలంలో యీ గనుల తవ్వకానికి సూచించిన మొత్తం ఖర్చు 30 కోట్ల రూపాయలు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వి. పి. నాయర్ మలబారులో బంగారుగనులు ఎక్కువగావున్నవని చెప్పారు. మలబారులో బంగారుగనులున్నాయన్న వార్తను 1880 లో లండన్ పత్రికలు ప్రచురించాయనీ, వాటినితవ్వడంకోసం అప్పటులండన్‌లో 33 కంపెనీలు ఏర్పడ్డాయనీ ఆయన చెప్పారు. అందులో 12 కంపెనీలు చాలాకాలం బంగారాన్ని తవ్వాయన్నారు.

వైనాడ్ ప్రాంతంలో పాత ఆల్లాన్, హెర్‌వుడ్ గనులను పివరంగా పరిశీలింపచేస్తున్నామని శ్రీ సుజీతియా జవాబిచ్చారు. ఈ గనుల్లో బంగారంతో కలిసిన బిరక్‌సైలేట్సు దొరుకుతాయని భూగర్భశాస్త్రజ్ఞులు కనుగొన్నారన్నారు.

ఒక్క ఆల్బాగనిలో తప్ప మిగతా గనుల్లోదొరికేబంగారమూ, గంధకమూ చాలా నాసిరకమైన వన్నారు. మలబారుజిల్లా ఎర్నాకులం తాలూకాలో కూడా పరిశోధనలు జరిపించామనీ, వీటి ఫలితాలింకా అందలేదనీ ఆయన చెప్పారు. కాగా అక్కడ మంచి ప్రోత్సాహకర ఫలితాలు వచ్చే సూచనలున్నాయన్నారు.

శ్రీమన్నారాయణ కూడా అక్కడే వున్నారు.

ఈ గంటన్నర చర్చలూ ఏవిషయం మీద సాగాయో తెలియరావడంలేదు కాని బొంబాయినగరాన్ని సంయుక్త మహారాష్ట్రంలో చేర్చడం, మున్నగు రాష్ట్రాల పునర్విభజన సమస్యలను గురించీ, ద్వితీయ ప్రణాళికలో భూదాన సర్వోదయాల సంబంధాలను గురించీ నర్చించివుంటారని విసోబాజీకి సన్నిహితులైనవారి ద్వారా తెలియవస్తోంది.

చర్చల తర్వాత ప్రధాని నెహ్రూ ఆ గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు. నెహ్రూ ప్రసంగాన్ని శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు తెలుగులోకి అనువదించారు.

తర్వాత ప్రధాని నెహ్రూ రాత్రి పదకొండులకు షైలంలో కాచీగూడా స్టేషన్‌కు చేరుకొన్నారు.

గత విభేదాలను మరిచి పోవలసిందని తెలంగాణాలోని అన్ని వర్గాలవారికీ విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాదు, మార్చి 7

విశాలాంధ్ర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని నిజామాబాదు సభలో ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు హృదయపూర్వక స్వాగతం యిస్తూ తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గంవారు నేడొక ప్రకటన చేశారు. ఈ సమస్యపై తెలంగాణాలో ఏర్పడిన ఉద్రిక్త వాతావరణం మారినందుకు హర్షం వెలిబుచ్చారు.

ప్రధాని ప్రకటనకు స్వాగతం ఇస్తూ శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారు చేసిన ప్రకటనకు కూడా సంతోషం వెలిబుచ్చారు.

తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ కార్యవర్గం చేసిన ప్రకటన ఇది:

విశాలాంధ్ర నిర్మాణం విషయమై నిజామాబాదునుంచి ప్రధాని చేసిన నిర్ద్వంద ప్రకటనకు మా హృదయపూర్వక స్వాగతం. ఈ సమస్యపై తెలంగాణాలో వ్యాపించిన ఉద్రిక్త వాతావరణంలో ఈ సానుభావ వచ్చిన మార్పుకు కూడా మేం స్వాగతం ఇస్తున్నాం. ప్రధాని నెహ్రూ ప్రకటనకు స్వాగతం ఇస్తూ కొండా వెంకటరంగారెడ్డిగారు చేసిన ప్రకటనకుకూడా మేం స్వాగతం ఇవ్వక తప్పదు.

తెలుగు ప్రజల చిరకాల వాంఛ ఈడేరుతున్నందుకూ, 45 సంవత్సరాలుగా తెలుగు ప్రజలు సాగించిన పోరాటాలూ, చేసిన త్యాగాలూ ఫలించినందుకు మరీ సంతోషిస్తున్నాం.

ఇది ఎవరికీ పరాజయం కాదనీ, ఎవరైనా అలా భావిస్తూ వుంటే అది శుద్ధపొరపాటనీ, ఎవరికైనా విజయం కలిగిందంటే అది మొత్తం ప్రజలకు, ప్రజాతంత్రభావాలకేనని మేం స్పష్టం చేయదలచుకొన్నాం.

గత మూడు నాలుగు నెలలుగా ఈ సమస్యను గురించి జరిగిన వివాదాలన్నింటినీ మరచిపోలు తెలుగుప్రజల చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించి దేశ సర్వతోముఖాభివృద్ధికి కలిసిమెలిసి పాటుపడవలసిందిగా అందరినీ మనఃపూర్వకంగా విజ్ఞప్తిచేస్తున్నాం.

ప్రత్యేక రక్షణలవల్లా, మండల సంఘాలవల్లా ప్రజావాంఛ తీరేరీతి గలదని ఆశిస్తున్నాం. విశాలాంధ్రలో అల్పసంఖ్యాకులకు సముచిత ప్రజాతంత్ర స్థానం వుంటుందని మేం నమ్ముతున్నాం.

ఆచార్యభావే మాధవరావు పల్లెలో ఒక కొండమీద పడకం వేశారు. ప్రధానినెహ్రూ ఆకొండ ఎక్కుతూ వుండగా అక్కడబారిన అసంఖ్యాక జనసమూహం "మాకు విశాలాంధ్ర కావాలి" అని నినాదాలు చేస్తూ ప్రధానికి అభినందనా లర్పించారు. ప్రధాని నెహ్రూ కొండదిగివచ్చి వారికి ప్రత్యాభివాదాలు చేశారు.

హనుమకొండ కమ్యూనిస్టు కమిటీ హర్షప్రకటన

హనుమకొండ, మార్చి 7

విశాలాంధ్ర నిర్మాణం గురించి ప్రధాని నెహ్రూ ప్రకటనను హర్షించుతూ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు, యువకులు గత విభేదాలను మర్చి ఐకమత్యంతో విశాలాంధ్రను పెంపొందించడానికి కృషి చేయాలని హనుమకొండ కమ్యూనిస్టు కమిటీ నేడు ఒక ప్రకటన చేసింది.

ఆయుర్వేదవైద్య విద్యార్థుల విజయం

త్రివేంద్రం, మార్చి 6

త్రివేంద్రంలోని ఆయుర్వేద కళాశాల విద్యార్థుల కోరికల పరిశీలనకై రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీ వారు ఆ విద్యార్థులకు కళాశాలలో నేర్పిన పద్ధతులన్నిటిలోనూ-చివరకు శస్త్రచికిత్సా విధానంలో కూడా-వైద్యం సాగించేటందుకు అభ్యంతరం వుండరాదని తమ సలహా నిచ్చారు.

కాలేజీలో ఆయుర్వేదం, అల్లోపతీ, శస్త్ర చికిత్స కూడ నేర్పుతున్నారు. గనుక తమకు ఆయుర్వేదమే గాక అల్లోపతీకూడ ప్రాక్టీసు చేయడానికి అనుమతించాలనీ, తమ కాలేజీలో సుసమర్థులయిన వుపాధ్యాయుల్ని నియమించాలనీ కోరుతూ ఆ కాలేజీ విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

ప్రధానిప్రకటనకు కొండా రంగారెడ్డిగారి స్వాగతం

మండలసంఘం ప్రత్యేక రాష్ట్రమంతటి ఫలితాన్నిస్తుందని ప్రకటన

హైద్రాబాదు, మార్చి 6

ఆంధ్ర తెలంగాణాలను లీనంచేసి విశాలాంధ్రను ఏర్పరచడానికి ప్రభుత్వం నిర్ణయించిందని నిన్న ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు హైద్రాబాదు రెవెన్యూమంత్రీ, ప్రత్యేక తెలంగాణావాదానికి మూలస్తంభమూ అయిన శ్రీ కొండా వెంకట రంగారెడ్డిగారు స్వాగతం ఇచ్చారు.

ప్రధాని ప్రకటనలో వివరాలేమీ లేనప్పటికీ ఆంధ్ర తెలంగాణాల ప్రయోజనాల రక్షణకై మండల సంఘాలను ఏర్పరచడానికి నిశ్చయించడాన్ని బట్టిచూస్తే ప్రత్యేక తెలంగాణావాదుల వాదం బలీయమైనదే నన్న విషయం స్పష్టమౌతుంది అని ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పడ్డంవల్ల ప్రజల ప్రయోజనాలకు ఎంతటి రక్షణ ఏర్పడుతుందో, ఈ మండల సంఘాలవల్ల కూడా అంతటి రక్షణే ఏర్పడగలదన్న నమ్మకాన్ని ఆయన వెలిబుచ్చారు.

ఆయన ఇలా అన్నారు:

ఆంధ్ర తెలంగాణాల ఏకీకరణను గురించి ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనకు స్వాగతం యిస్తున్నారు. నేను ఢిల్లీనుంచి తిరిగి వచ్చినతర్వాత ఏ యే విషయాలనుగురించి హామీ లిచ్చివున్నానో ఆ విషయాలన్నీ ప్రధాని నెహ్రూ ప్రకటనలో ప్రస్తావించిన సంగతిని ప్రత్యేక తెలంగాణావాదుల గమనానికి తెస్తున్నాను.

ప్రధాని ప్రసంగంలో వివరాలేమీ లేకపోయినప్పటికీ ప్రత్యేక తెలంగాణా వాదులవాదం కూడా బలీయమైనదేన్న విషయమూ, ఆంధ్ర తెలంగాణ ప్రయోజనాల రక్షణకు మండల సంఘాలను ఏర్పాటు చేయడానికి నిర్ణయించారన్న విషయమూ మాత్రం స్పష్టమైంది. ప్రత్యేక తెలంగాణా ఏర్పడ్డంవల్ల ఏయే రక్షణలూ, హక్కులూ కలిగేవో ఈ మండల సంఘాలవల్ల కూడా ఆ హక్కులూ రక్షణలూ ఏర్పడగలవని నేను నమ్ముతున్నాను. అందుకని ఈ నిర్ణయం తాలూకు పూర్తి వివరాలకోసం నిబ్బరంగా నిరీక్షించవలసిందని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రధాని ఢిల్లీప్రయాణం

హైద్రాబాదు, మార్చి 7

ప్రధాని నెహ్రూ నేటిఉదయం 9-40 గంటలకు ప్రత్యేక విమానం మీద ఢిల్లీకి బయలుదేరారు.

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ త్రిలోకీసింగుకు పోలీసులు విడుదల చేశారు.

అగ్నేయాసియా కూటమి సమావేశం

వివిధ ప్రతినిధుల ప్రసంగాలు

కరాచీ, మార్చి 6

నేనుదయం పాకిస్తాన్ ప్రధాని మహమ్మదలీ అగ్నేయాసియాకూటమి రాజ్యాల విదేశాంగ మంత్రుల సభను ప్రారంభిస్తూ ఈ కూటమికి దురాక్రమణోద్దేశాలు లేవని అన్నారు. అయినా కొన్ని దేశాలు ఇంకా అనుమానిస్తూండడంచేత ఈ మాట పదేపదే చెప్పవలసి వస్తూందన్నారు.

ముఖ్యంగా పాకిస్తాన్ ఏ దేశం మీదా దాడి చెయ్యదనీ, ఇతరదేశాల వ్యవహారాలతో జోక్యం పెట్టుకోదనీ అన్నారు.

మలయా మొదలయిన ఆధీన ప్రాంతాల ప్రజలకు స్వరాజ్యం ఇస్తున్న బ్రిటన్ ఔదార్యాన్ని శ్రీ మహమ్మదలీ అభినందించారు.

బడుగుదేశాల ప్రజల జీవన వ్యయ ప్రమాణాన్ని త్వరగా వృద్ధి పొందించాలనీ, ఈ విషయంలో ధనికులు సాయపడాలనీ చెప్పూ, ఆదేశాలకు అమెరికా ఇచ్చిన సాయాన్ని అభినందించారు.

అగ్నేయాసియా కూటమి వుద్దేశాల్ని వివరిస్తూ, ఈ ప్రాంత దేశాలు దురాక్రమణను ప్రతిఘటించేటట్లు తయ్యారై ఇవ్వడానికే ఈ కూటము వుద్దేశించబడిందన్నారు.-"వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ అయిటి శత్రువులా, అంతశ్శత్రువులూ ఆక్రమణలను ప్రతిఘటించేటందుకు ఇది తయారీ ఇస్తుంది. స్వయం నిర్ణయాధికారాన్ని బలపరుస్తుంది. ఆ ప్రాంత ప్రజల ఆర్థిక సంక్షేమాన్ని కనిపెడుతుంది-"అన్నారు.

ఆ ప్రాంతంయొక్క భద్రతకు ప్రమాదంవస్తే పాకిస్తాన్ కూడా ప్రమాదమేనని, అటువంటి సందర్భాలలో చూస్తూ కూర్చోడం సాధ్యంకాదనీ, అందుచేత తాము సంధి నిబంధనలకు భంగంకాకుండా కిట్టుబడి కూటమిలో చేరిన రాజ్యాలలో వేనిమీద దాడి జరిగినాసాయం చేస్తామనీ అన్నారు.

తర్వాత గంటన్నరకాలం కూటమిలో చేరిన 8 రాజ్యాల విదేశాంగ మంత్రులూ ఉపన్యాసాలిచ్చారు.

ముందట అమెరికా విదేశాంగ మంత్రి డల్లస్ ప్రసంగిస్తూ కమ్యూనిస్టు రాజ్యాలపై దాడి జరిపాయి. ఆసియా, ఆఫ్రికా రాజ్యాలకు తోడ్పడేటందుకే అమెరికా ఈ కూటమిలో ప్రవేశించిందనీ, డబ్బూ, సాంకేతిక సహాయమూ ఇస్తాం అనీ అన్నారు. సోవియట్ యూనియన్ వైనాలు ఇరుకు పొరుగుల్ని కబళించడం తప్ప సాయం చెయ్యడం లేదన్నారు.

హిట్లరుకు వ్యతిరేకంగా సమష్టి రక్షణప్రయత్నాలు జరగాలని వాదించినసోవియట్ సమష్టిరక్షణకేవుద్దేశించిన కూటములన్ని ఎందుకు వ్యతిరేకిస్తూన్నారో అర్థం కాదనీ, కాని ఆ అధ్యయనాల్ని లెక్కచేయక రక్షణ కూటాల్ని నిర్మించి దురాక్రమణకు కళ్లాలు లేకుండా చేయడం చేత ఇప్పుడు సోవియట్ నాయకులు ఆర్థిక సహాయం చేస్తామంటున్నారని డల్లస్ చెప్పారు.

ప్రపంచం అంతటా కమ్యూనిజం నెలకొంటుందని లేనిదా, కమ్యూనిజం విలయం పొందేటందుకు చేసే పోరాటాన్ని, ఆశయాల్ని విడిచిపెడతామని కృష్ణార్పణ అన్నారు ఎక్కడ కమ్యూనిజం వ్యాప్తిని నిరోధించడానికి ఈ మండల కూటములను వృద్ధి పొందించుకోవాలనీ అన్నారు.

గత సంవత్సరం అగ్నేయాసియా కూటమి ఆ ప్రాంతంలో దురాక్రమణలుగాని, అంతశ్శత్రువుల దాడులు గాని రాకుండా నిరోధించగలిగింది అన్నారు.

డల్లెస్ తర్వాత క్రిస్టియన్ పినే (ఫ్రాన్సు), సెల్విన్ లాయిడ్ (బ్రిటన్), ఆర్. జి. కేసీ (ఆస్ట్రేలియా), హమీదుల్ హక్ చౌదరి (పాకిస్తాన్), ఫ్రిట్స్‌నాన్‌సైతియకన్ (తాయిలాండ్), థామస్ మాక్డోనాల్డ్ (న్యూజిలాండ్), కార్లోస్ పి. గ్రాసియా (ఫిలిప్పీన్)లు వరుసగా ప్రసంగించారు.

వీరందరూ అగ్నేయాసియా కూటమి రక్షణ ప్రయోజనాలకే వుద్దేశించబడింపనే విషయానికి ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చారు.

మిగిలినదేశాల ప్రతినిధులు కమ్యూనిస్టు వ్యతిరేక రాజకీయాల ప్రచారాన్ని కూటమి కార్యక్రమంలోకి చొప్పించడాని కిష్టపడలేదు. ఇండియావంటి దేశాల్ని దూరంచేసుకోవడం అనవసర ప్రమాదాల్ని కొనితెచ్చుకోవడమని వాళ్ళ వూహ. వైనా వైనాతో సహజీవనం కష్టతరం అవుతుందని వారి భయం.

విదేశాంగ మంత్రు లెన్నడూ కాశ్మీర్ సమస్యను ముట్టుకోలేదు. ఇదివరకే వీనివిషయంలో ఇంగ్లండు - అమెరికాలమధ్య భేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి.

ఎనిమిదిమంది ఉపన్యాసాల అనంతరం సభ్యులు రహస్య సమావేశం ప్రారంభించారు. గురువారం సాయంకాలంవరకూ రహస్య సమావేశాలు జరుగుతాయి. ఆ సాయంకాల సమావేశానికి పత్రికలవారిని రానిస్తారు.

రహస్య సమావేశానికి ముందు పాకిస్తాన్ విదేశాంగమంత్రి హమీదుల్‌హక్ చౌదరీని సభకు అధ్యక్షుణ్ణిగా ఎన్నుకొన్నారు.

ప్రధాన సమావేశానికి అన్ని దేశాల రాయబారుల్నీ ఆహ్వానించారు కాని సోషలిస్టు దేశాల ప్రతినిధులు హాజరుకాలేదు.

సమావేశం వెనకటి సింధు శాసన సభా భవనంలో జరుగుతూంది.

సమావేశానికి ముందు బ్రిటన్, ఫ్రాంచి, అమెరికన్ విదేశాంగ మంత్రులు ముగ్గురూ కింద్రులో సమావేశం అయ్యారు. సెల్విన్ లాయిడ్ భారత ప్రధానితో తాను జరపిన చర్చా ఫలితాలను మిగిలినవారికి తెలిపారని చెప్పబడుతూంది.

నేటి సమావేశం ఆఖరున కూటమి కౌన్సిల్ ఒక చిన్న ప్రకటనను చేస్తూ "ఆ ప్రాంతానికి సంబంధించిన సమస్యలపై ఒకరి అభిప్రాయాల నొకరు తెలుపుకొన్నారు-" అని వ్రాశారు.

రెండోరోజు సమావేశం

కరాచీ, మార్చి 7

అగ్నేయాసియా కూటమి రాజ్యాల విదేశాంగ మంత్రులు ఎనిమిదిమంది సమావేశం చందోగోలాన నేడు తిరిగి చర్చలు కొనసాగిస్తున్నారు.

నెల్లూరు జిల్లాలో 2 లక్షల 75 వేలు వ్యయంతో 2,981 ఎకరాలలో పర్యేట్లు నాటారనీ ఈ పథకం చాలా జయప్రదంగా ఉందనీ ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు శాసనసభలో నేడు తెలియజేశారు.

బడ్జెట్‌పై అన్ని పక్షాల సభ్యుల అసంతృప్తి

ప్రజల సమస్యలను పరిష్కరించే సూచనలు లేవని విమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మార్చి 7

ఆంధ్రబడ్జెట్‌లో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఎట్టి సూచనలు లేవని వివిధ పార్టీలకు చెందిన సభ్యులు నేటి అసెంబ్లీ సమావేశంలో విమర్శించారు.

నేడు ఆంధ్రశాసనసభలో బడ్జెట్‌పై చర్చ ప్రారంభిస్తూ శ్రీ కాకాని వెంకటరత్నం (కాం) ఇలా చెప్పారు:

ముఖ్యమంత్రి బడ్జెట్ లోటును ఎలా పూర్తిచేయడమనే విషయం ఆలోచిస్తున్నారేగాని, ప్రజలకట్టి సౌకర్యాలు కలిగించాలో మార్గాలు చూపడంలేదు. రు. 2 కోట్ల 16 లక్షల లోటుతో తగూరు చేయబడ్డ ఈ బడ్జెట్ ప్రజల్ని ఉత్సాహపరచదు.

ప్రజాపార్టీ సభ్యుడు శ్రీ పట్టన రామకృష్ణారెడ్డి, బ్రిటిష్ పాలకులు తయారుచేసిన బడ్జెట్లవలెనే యీ బడ్జెట్ కూడా వుందనివిమర్శించారు.

ఇంకా యిలా అన్నారు:

ప్రస్తుత బడ్జెట్ లో దాదాపు రు. 10 కోట్లు పరిపాలనా యంత్రపు ఖర్చులకు కేటాయింపబడింది. ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం పెచ్చుపెరిగింది. ప్రజల కష్టాలను వారు పట్టించుకోడంలేదు. ప్రభుత్వం ఖర్చుచేసే ధనంలో చాల భాగం కంట్రాక్టర్ల దుబారా క్రింద పోతూంది. యంత్రాలు తప్ప నిరోధక వర్గాలలో మాత్రం కొన్ని పనులు చేయించుకొంటున్నారు. మిగతా నిరోధక వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారు.

ఇట్టి పరిస్థితుల్లో శాసనసభ్యులు తమ నియోజక వర్గాలలోని ప్రజల కేమి సమాధానం చెప్పుకోవాలో తెలియక సతమత మవుతున్నారు. నా నుద్దేశించి నేను శాసనసభ్యత్వానికి రాజీనామా యిస్తాను అని ఆలోచిస్తున్నాను.

సోషలిస్టు సభ్యుడు శ్రీ రామమూర్తి మాట్లాడుతూ, ఆంధ్ర బడ్జెట్ చాల నిరుత్సాహం కలిగిస్తోందన్నారు.

శ్రీ దివి కొండయ్య (కాం) ప్రభుత్వం ఖర్చుపెట్టే ధనంలో అధికభాగం పట్టణాల్లోనేగాని గ్రామ సీమల్లో ఖర్చుకావడం లేదన్నారు.

శ్రీ బసవారెడ్డి శంకరయ్యగారు మాట్లాడుతూ విశాలాంధ్ర ఏర్పడుతున్న ఈసమయంలో తెలంగాణాలో అమలు జరిపిన విధంగా వైనాంధ్రలో వ్యవసాయ సంస్కరణలు అమలు జరుపాలని కోరారు.

శ్రీ నంబూరి శ్రీనివాసరావు (కాం) యీ బడ్జెట్ నానాండ్ తీసికట్టు నానంబొట్టు అన్నట్లుగా ఉన్నదనీ, ఇటువంటి బడ్జెట్లతో సోషలిజం ఏవిధంగా నిర్మిస్తారని అన్నారు.

(నిన్నటి చర్చ వివరాలు 2 వ పేజీలో)

వినోబాభావేతో ప్రధాని భేటీ

హైద్రాబాదు, మార్చి 6

ప్రధాని నెహ్రూ నేడు మహబూబ్‌నగర్ జిల్లా మాధవరావుపల్లెలో శ్రీ వినోబాభావేను ఆయన ఆశ్రమంలో కలుసుకుని గంటన్నరసేపు సంభాషణలు జరిపారు.

నిజామాబాదు నుంచి ప్రధాని జడ్చర్లమీదుగా 150 మైళ్ళు కారులో ప్రయాణం చేశారు. ఆ తర్వాత 50 మైళ్ళదూరం మోటారుమీద ప్రయాణముచేసి మాధవరావుపల్లెకు చేరారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. నిజలింగప్ప కూడా అక్కడే వున్నారు.

విశాలాంధ్ర నిర్మాణం దృష్ట్యా హైద్రాబాద్‌లో 10 కిలోవాట్ల రేడియో ప్రసార కేంద్రం

కర్నూలులో స్టుడియో నిర్మాణ ప్రసక్తిలేదని కేంద్రమంత్రి వెల్లడి

ఢిల్లీ, బొంబాయిలలో టెలివిజన్ ప్రసార కేంద్రాలు స్థాపిస్తారట

(విశాలాంధ్ర విలేఖరి)

ఢిల్లీ, మార్చి 6

విశాలాంధ్రనిర్మాణదృష్ట్యా కర్నూలులో ఇక ఆలిండియా రేడియో శాఖ స్థాపించే ప్రసక్తిలేదని, హైద్రాబాద్‌లో 10 కిలోవాట్ల షార్ట్‌వేవ్ ప్రసార కేంద్రం స్థాపించితీరుతామని, విజయవాడలో ఆంధ్రావని కంటికు వినబడే 20 కిలోవాట్ల ప్రసార కేంద్ర స్థాపన కార్యక్రమం త్వరలో కిష్టపడే సాగిపోతున్నదని కేంద్ర సమాచార శాఖామంత్రి నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీ, బొంబాయిలలో ఒక్కొక్కటీ రు. 40 లక్షల వ్యయంతో టెలివిజన్ ప్రసారకేంద్రాలను కూడా నెలకొల్పుతామని ఆయన తెలియజేశారు.

సమాచారం, రేడియో ప్రసార శాఖల సలహాసమితి సమావేశ సందర్భంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ గాడి లింగన్న గౌడుకు మంత్రి ఈ వైషయాలు తెలియజేశారు.

1956 మార్చి 8 గురువారం
మన్మథనామ సంవత్సర
మాఘ బహుళ
ఏకాదశి. పు॥ 1-48
ఉత్తరాషాఢ సా॥ 8-36

విశాలాంధ్ర

గురువారం 8-3-56

శ్రీ గిరి హెచ్చరిక

ప్రజాసభలో రైల్వే బడ్జెట్‌పై చర్చ సందర్భంలో శ్రీ వి. వి. గిరి ఉపన్యసిస్తూ, రైల్వే ఎడ్మినిస్ట్రేషన్ కార్మిక సంఘాల మధ్య తగాదాల్లో జోక్యం కలిగించుకొనే పద్ధతిని విడనాడాలనీ, పక్షపాత వైఖరిని చేబట్ట వద్దనీ హెచ్చరించారు.

రైల్వే కార్మికోద్యమ నిర్మాతల్లో ఒకరైన శ్రీ గిరి యీ సమస్యపై ఎంతో ఉద్వేగంతో మాట్లాడారు. ఆయన నిలా అన్నారు:

"నామాటలు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిగారికి రుచించకపోవచ్చు. కాని నాకు వ్యక్తిగత స్నేహం కన్న దేశ ప్రజలు, రైల్వే కార్మికులు, కార్మికోద్యమం ఎక్కువ ముఖ్యం. వారి కోసం నాజీవితమంతా పోరాడాను."

లోగడ బ్యాంకు పనివారల విషయంలో భారత ప్రభుత్వం అనుసరించిన నిరంకుశ వైఖరిని గర్హిస్తూ శ్రీ గిరి తన మంత్రి పదవికి రాజీనామా యిచ్చిన విషయం పాఠకులకు విదితమే. ఇప్పుడాయన రైల్వే కార్మికుల సమస్యపై ప్రభుత్వ మనుసరిస్తున్న పక్షపాత వైఖరిని నిశితంగా ఖండిస్తున్నారు.

ప్రస్తుతం మన దేశంలో అఖిలభారత రైల్వేమెన్స్ ఫెడరేషన్, ఇండియన్ నేషనల్ రైల్వేమెన్స్ ఫెడరేషన్ అనే పేర్లతో రెండు కార్మిక సంఘాలున్నాయి. ఈ రెండూ కార్మికోద్యమంలో ఐక్యత సాధించడానికి ఒకేసంస్థగా సంలీనమవాలని కొంతకాలంక్రిందట ఉభయ సంఘాల నాయకులు ఒప్పందానికి వచ్చారు. తదనుగుణ్యంగా అఖిలభారత సంస్థ ఒకటి ఏర్పడింది. కాని, నేషనల్ ఫెడరేషన్ నాయకుల విచ్ఛిన్న పోకడల ఫలితంగా ప్రాంతీయ సంఘాల్లోను, బ్రాంచి యూనియన్లలోను ఐక్యత చేకూరలేదు. నేషనల్ ఫెడరేషన్ నాయకుడు శ్రీ వాసవదా ప్రజాస్వామ్య పద్ధతులకు స్వస్తిచెప్పి, తన వర్గీయుల్నే ఈ సంఘాలలో నియమిస్తున్నారు. లోగడ విజయవాడలో తన అధ్యక్షత క్రింద జరిగిన అఖిలభారత కన్వెన్షన్‌లో కార్యనిర్వాహక వర్గానికి తన అనుయాయులే యెన్నుకోబడేటట్లు తంతు జరిపారు. తన మాటకు ఎదురు చెప్పేవారు ప్రతినిధులుగా హాజరవడానికి వీల్లేకుండా చేశారు. ఈ సందర్భంలోనే శ్రీ ఎస్. కె. బెనర్జీ హత్య చేయబడిన విషయం పాఠకులకు జ్ఞాపకం ఉండేయుంటుంది.

ఇట్టి బాగుప్పాకరమైన పద్ధతుల ద్వారా ట్రేడ్‌యూనియన్ ఉద్యమాన్ని కలుషిత మొనర్చుతున్న వాసవదా వర్గానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోంది. ఇతడు నాయకత్వం వహిస్తున్న సంఘాన్నే గుర్తిస్తోంది. ఇతనితో కొన్ని ఒప్పందాలుకూడా చేసుకుంది. వీటన్నిటినిబట్టి, ప్రభుత్వం కార్మికవర్గ ఐక్యతను చెడగొట్టడానికి నిశ్చయించుకొందనీ, యిందుకు వాసవదా వర్గాన్ని ఉపయోగించు కొంటూందనీ తేటతెల్లమవుతోంది.

ఈ విధానాన్నే శ్రీ గిరి తన ఉపన్యాసంలో విమర్శించారు.

రైల్వే కార్మికుల ఉద్యమంలో ఐక్యత సాధించడానికి శ్రీ గిరి రెండు మార్గాలు సూచించారు. మొదటిది, ఒక నిష్పాక్షిక కమిటీని నియమించి రెండు సంఘాలలోనూ సభ్యులుగా ఉన్నవారి జాబితాను తయారు చేయించడం; రెండవది, పూర్వపు రెండు సంఘాలనూ గుర్తించి వాటి నాయకులకు సమాన హోదా ఇవ్వడం.

కాని రైల్వే మంత్రిత్వశాఖ యీ రెంటిలో దేన్నీ అంగీకరించడంలేదు. తాబట్టున కుంటేటికి మూడే కాళ్లను ధోరణిలో వ్యవహరిస్తోంది.

ఈ విధానం కార్మికసంఘాల ప్రతినిధుల్లో తీవ్రమైన అసంతృప్తికి కారణమవుతోంది. ఫిబ్రవరి 14, 15 తేదీలలో అఖిలభారత రైల్వే కార్మికుల జనరల్ కౌన్సిల్ కలకత్తాలో సమావేశమైనప్పుడు, శ్రీ ఎస్. గురుస్వామి తానితవరకు ఐక్యతకోసం వాసవదాతో జరిపిన చర్చలెలా విఫలమయాయో వివరించారు. ప్రజాస్వామ్య పద్ధతుల కతడం గీకరించడంలేదని చెప్పారు. రైల్వే మంత్రిత్వశాఖ అల్పసంఖ్యాక వర్గానికి ప్రాతినిధ్యం వహించే పక్షాన్ని చేరదీసి దువ్వుతూందని విమర్శించారు. ఐక్యతకై వాసవదా వర్గంతో యిక చర్చలు జరపడంవల్ల ప్రయోజనం లేదని జనరల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించింది.

అంతే కాదు. జనరల్ కౌన్సిల్ కార్మికుల కనీస కోర్కెలను ప్రభుత్వం ముందుంచడానికి, వాటినిప్రభుత్వం ఏప్రిల్ 15 లోగా అంగీకరించకపోతే మేనెల రెండవవారంలో సమ్మె బ్యాలట్ తీసుకొనే అధికారం వర్కింగ్ కమిటికి యివ్వడానికి తీర్మానించింది.

ఈ విధంగా రైల్వేమంత్రిత్వశాఖ అనుసరిస్తున్న కార్మిక విచ్ఛిన్న మార్గాన్ని కార్మిక ప్రతినిధులు వ్యతిరేకిస్తున్నారు. తమ కోర్కెలను సాధించుకోడానికి వారు కృతనిశ్చయులై యున్నారు. ఇట్టి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం శ్రీ గిరి హెచ్చరికను పాటించి, కార్మికోద్యమంలో ఐక్యత ఏర్పడ్డానికి తగు అవకాశాలు కల్పించవలసియుంది.

రైల్వే కార్మికులంతా ఐక్య కార్మికోద్యమాన్ని నిర్మించుకునేందుకు ప్రాతిపదికగా తక్షణ కనీస కోర్కెలపై కలసి పని జేయాలి. క్రమంగా రైల్వే కార్మికులందరి ప్రాతినిధ్యం వహించగల ఏకైక యూనియన్ నిర్మించుకునేందుకు కృషి చేయాలి.

ఆంధ్ర హైకోర్టు జడ్జీల సంఖ్య

కర్నూలు, మార్చి 7

విశాలాంధ్ర నిర్మాణం దృష్ట్యా ఆంధ్రహైకోర్టు జడ్జీల సంఖ్య పెంచడానికి కేంద్రప్రభుత్వం ఇప్పుడు అంగీకరించక పోవచ్చునని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ప్రస్తుతం ఆంధ్ర హైకోర్టులో ఏడుగురు జడ్జీలున్నారు.

ప్రజలను ఆకర్షించే పద్ధతిలో బడ్జెట్ లేని మాటనిజం: కాళేశ్వరరావుగారి ఒప్పుకోలు

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 6

ప్రజలను ఆకర్షించే పద్ధతిలో ఈ బడ్జెట్ లేదన్న మాట వాస్తవమే నని నేడు శాసనసభలో బడ్జెట్‌పై చర్చను ప్రారంభించిన శ్రీ కాళేశ్వరరావుగారు అంగీకరించారు. "కాని, గోపాలరెడ్డిగారు ఏమిచేయగలరు. ఉన్న చాంట్లో సరిపుచ్చుతున్నారు పాపం" అని ఆయనఅన్నారు.

తరువాత శ్రీ కాకుళం జిల్లా కాంగ్రెసు సభ్యుడు శ్రీ వీరభద్రరావుగారు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఎన్నికల వాగ్దానాలను మరచిపోయి ఆర్థికపుల ప్రయోజనాలను రక్షించే ప్రస్తుత విధానాన్నే ప్రభుత్వం కొనసాగిస్తే, మునుపున్న ఆర్థికమంత్రి (విశ్వనాథంగారు) ఎన్నికల పరీక్షలో ఎలా ఓడిపోయారో అలానే ఇప్పటి ఆర్థికమంత్రి కూడా ఓడిపోతారని హెచ్చరిస్తున్నాను. అప్పారావుగారు మంత్రివర్గం అనుసరిస్తున్న విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ మాట్లాడారు.

బడ్జెట్ విషయంలో తాము పెట్టుకొన్న ఆశలన్నీ అడియాసలయ్యాయన్నారు. బడ్జెటులో ప్రభుత్వాధినేతల ఆశ్రిత పక్షపాతం, ప్రాంతీయ దురభిమానం స్పష్టంగా కపడుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయా లేమయ్యాయి? చిన్న రైతులపై సర్‌ఛార్జీ విధించి, రైతాంగం జీవనాధారులను తమగుప్పిట పెట్టుకొన్న పెట్టుబడిదారులూ, పెద్ద ఆస్తిపరులూ ఆస్మృకంపన్ను ఎగకొడుతూంటే చూస్తూ మిన్నకుండటం సోషలిజం స్థాపనకు సోపానమా అని ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారికి చెరకుపండించే రైతులచక్కెర మిల్లుల్లోని కార్మికుల విషయం వినిపించవు కాని పరాయి రాష్ట్రంలోని "బనియా" మాట ఆయనకెంతో ముఖ్యమైందన్నారు.

వెనుకబడిన ప్రాంతాలకు నీటి వనరుల విషయాలోనూ, ఇతర విషయాలలోనూ, ప్రాధాన్యత ఇవ్వాలనే సూత్రాన్ని ప్రభుత్వమే విస్మరించిందన్నారు.

"పట్టణాల్లోని పెద్దవారు, ఆస్తిపరులు మంత్రులకు స్నేహితులు కాబట్టి వారిదృష్టి పట్టణాలపైనేనే వుంది. గ్రామాలలోని పేద ప్రజానీకం వారికి కనపడడమే లేదు" అన్నారు.

ఉపన్యాసం ముగిస్తూ మంత్రులను ఇలా హెచ్చరించారు:

"ప్రస్తుతం రాజకీయ నాయకత్వం మీ చేతులలో వున్నది. కాని మీరు గతంలో చేసిన పొరపాటులవల్లనే ప్రతిపక్షాలు బలపడ్డాయి. మళ్ళీ అదే పొరపాటు జరుగుతూన్నది. జాగ్రత్తగా ఆలోచించండి."

అంతకుముందు మంతెన వెంకట్రాజుగారు (కాం) మాట్లాడుతూ ప్రభుత్వం సిమెంటు కొనేందుకు పెట్టే డబ్బుతోనే సిమెంటుఫ్యాక్టరీ ఎందుకు నిర్మించరాదని ప్రశ్నించారు.

పేట బాపయ్య: (కాం) డెల్టాజిల్లాలలోని మెట్టప్రాంతాలలో రైతులు పొట్టేటి తదితర బాకీలు ఇచ్చుకోలేనందువల్లవారి పశువులు, ఇండ్లు వేలం వేస్తున్నారు. ఆ ప్రాంతాలను ఏమంత్రీ చూచిన పాపాన పోలేదన్నారు.

టి. పాపారావు: పన్నులు ఇచ్చుకోగలిగినవారిని వదలివేసి బీదలపై పడడం ఏమిన్యాయం? పరిశ్రమల ప్రాధాన్యత నేటికీ కూడ ప్రభుత్వం ఎందుకు గుర్తించదు?

ఏ. గోపాలరెడ్డి (కాంగ్రె): చిత్తూరుజిల్లాకు ఏ ప్రాజెక్టు లేదు. విద్యుచ్ఛక్తి సరఫరాచేయడమొక్కటే ఆ జిల్లాకు కొంత లాభకారి.

గంజినాగేశ్వరరావు (కమ్యూ): క్రిందివర్గాలకు బడ్జెట్ ఏ విధంగానూ తోడ్పడదు. వ్యవసాయ సంస్కరణ విషయ ప్రస్తావనేలేదు. కనీసం బంజరు భూముల విషయంలో కూడ ప్రభుత్వం పేదలకు అన్యాయంచేయ సంకల్పించింది. ఎక్కడెక్కడ, ఎవ్వరెవ్వరు సాగుదార్లను తొలగిస్తున్నారో బోలెడు ఉదాహరణ లిచ్చాము. ప్రభుత్వం ఎందుకు చర్యతీసుకోదు? పైగా పెనాల్టీలు విధించి తానే వెళ్లగొట్టే విధానం అవలంబించింది. కౌలుదార్లకు ఇదే గతిపడుతున్నది. ఇక హరిజనుల విషయం ఇళ్లస్థలాల విషయంలో ఇప్పటి ప్రభుత్వ గమనం ప్రకారం నేయేళ్లైనా హరిజనులు లందరికీ తలదాచుకొనే కొంప దొరుకుతుందా? హరిజనులు చిరకాలంగా సాగు లాయభీ చేసిన లంకభూముల్లో మూడింట ఒక భాగం పచ్చికకనే పేరున వారికి దక్కకుండా చేస్తున్నారు. ఎట్లని ఈ బడ్జెటును సమర్థించను?

సత్యనారాయణరాజు (నేప): జిల్లా కార్యాలయాలు లేని జిల్లా మా శ్రీకాకుళం. భవన నిర్మాణానికి కేటాయించిన డబ్బు సరస్వతీ ప్రసన్నమే కాని లక్ష్మీ ప్రసన్నం కాదు. ఎప్పటికైనా మంత్రులకు మాపై దయ కలుగుతుందా?

మదరాసు ప్రెస్సులపై ముఖ్యమంత్రి మమకారం

"ఆంధ్రదేశంలో వున్న ముద్రణాలయాలు సకాలానికి పనులు చేసియివ్వవు. అందుచేత మద్రాసులోని ముద్రణాలయాలకే పనియిస్తున్నాము"

ఈ మాటలు ఎవరన్నారో తెలుసా? ఆంధ్ర ముఖ్యమంత్రి దేజవాడ గోపాతి రెడ్డిగారు. ఆంధ్రశాసన సభలో శ్రీ స్వర్ణ చేయయ్యగారడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీవారు అలా తెలిపారు.

ఆంధ్రదేశంలోఒప్పుకున్నపని, సకాలానికి పూర్తిచేసియిచ్చే ముద్రణాలయాలు లేకపోలేదు. సకాలానికి పని పూర్తిచేసి యివ్వని ముద్రణాలయాలు మద్రాసులో లేకపోనూ లేదు. ఇలకూడా ఆ సమస్యను పరిశీలించే తీరులోనేవుంది. గోపాలరెడ్డిగారి లోటు.

ఇచ్చినపని సకాలంలో పూర్తిచేయించుకునే చాకచక్యం పనియిచ్చినవారి కుండాలి. పుచ్చుకున్న పని సకాలంలో పూర్తిచేసి యిచ్చే వ్యవహార సరణి ముద్రణాలయాలవారికుండాలి. అందుచేత సకాలంలో పని పూర్తిచేయించుకునే నేర్పు, చేసే నేర్పు ఉభయ లకూ వుండాలి.

ఆంధ్ర బడ్జెట్ లెక్కలను పరిశీలించితే క్రిందటేడు విభిన్న శాఖలకు కేటాయించిన సొమ్ములను ఆంధ్ర మంత్రివర్గం సకాలంలో వినియోగించుకోలేదని తేలుతుంది. ప్రజారోగ్యం క్రింద యివ్వబడిన రు. 6 కోట్ల 33 లక్షలలో రు. 3 కోట్లు మాత్రమే ఖర్చయింది. వైద్యంక్రింద ఇవ్వబడిన రు. 93 లక్షలలో రు. 76 లక్షలు మాత్రమే ఖర్చయింది. విద్యకు కేటాయించిన రు. 2 కోట్ల 79 లక్షలకు రు. 1 కోటి 42 లక్షలు మాత్రమే ఖర్చయింది. అలానే కేంద్రప్రభుత్వం మంజూరుచేసిన గ్రాంటులు కొన్ని ఆంధ్ర మంత్రివర్గం సకాలంలో వినియోగించనందున మురిగిపోయాయి.

మంజూరయిన గ్రాంటులనే సకాలంలో వినియోగించలేని మంత్రివర్గానికి అధ్యక్షతగా వున్న గోపాలరెడ్డిగారు ఆంధ్రదేశంలోని ప్రెస్సులు సకాలంలో పనిచేసి యివ్వవని ఆక్షేపించడం సబబుకాదు. రాష్ట్ర ప్రభుత్వాధినేత పూనుకుంటే సుగ్రీవాజ్ఞను అనులు జరిపినట్లుగా సకాలంలో పనిజేసియిచ్చే ప్రెస్సులు ఎన్నైనా ఆంధ్రదేశంలో వున్నాయి. సకాలంలో సరిగా ప్రయత్నించి చూడకుండానే అకారణ ఆరోపణ చేయడం ముఖ్యమంత్రి అంతటివారికి తగదు.

'వడ్డించేవారు మనవాళ్లైతే, పంక్తి చివర కూర్చున్నా పర్వాలేదం'టారు. అలాగే రాష్ట్రం బయట వున్నప్పటికి మద్రాసులోని పెద్దముద్రణాలయాలకు మంత్రివర్యుల అభిమానముంది. బడా మనుషులు బీదబంధువులయెడ ప్రసరించే చిన్నచూపే, ఆంధ్రలోని చిన్న ముద్రణాలయాలపైపు ప్రసరించుతున్నదేమో!

♦ ♦ ♦

ఇలాంటి చిన్నచూపే కర్నూలులో జరిగిన వ్యవసాయదారుల గోష్ఠిలో ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిచ్చిన ఉపన్యాసంలో వ్యవసాయకూలీలయెడ వ్యక్తమయింది. భూస్వాముల కమతాలకు సీలింగు పెట్టడం న్యాయం కాదని లాయర్ లాగా వాదించారు గోపాలరెడ్డిగారు. కాని తీరావ్యవసాయ కూలీల కనీసవేతనాల సమస్య వచ్చేటప్పటికి శ్రీవారి కాంతిటి నిర్లక్ష్యమో వారి మాటలే తెలుపుతాయి.

"మన రాష్ట్రంలో కనీస వేతనాలను 14 గ్రామాలలో అమలు జరుపాలని నిర్ణయించారట. మా నెల్లూరు జిల్లాలో కూడ ఒక గ్రామంలో - ఆ గ్రామం పేరు యేదో నాకు తెలియదు - అమలు జరుపుతున్నారు."

అని ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారంటే ఎంతటి విడ్డూరం గా లేదూ!

మన రాష్ట్రంలో సుమారు 15 వేల గ్రామాలున్నాయి. అందులో 14 గ్రామాలలో వ్యవసాయ కూలీల కనీస వేతనాలు అమలు జరుపుతారట. నెల్లూరు జిల్లాలో అమలుజరిపే ఒక గ్రామం పేరు పైతం, ఆ జిల్లానుండే ఎన్నికైన ముఖ్యమంత్రిగారికి తెలియదట! ఎంతనిర్లక్ష్యం!!

హైద్రాబాదు శాసనసభ

కె.యల్.నరసింహారావుగారి అరెస్టు సమస్యపై హక్కుల సంఘం నివేదిక

శాసనసభ ఆమోదం

హైదరాబాద్, మార్చి 6

శాసనసభ్యుడు శ్రీ కె. యల్. నరసింహారావుగారిని 1952 లో పాల్వంచ సబినస్పెక్టరు అరెస్టు చేసిన సందర్భంలో ఉత్పన్నమైన సభాహక్కుల సమస్యను పరిశీలించి సభాహక్కుల సంఘంవారు తమ నివేదికను శాసనసభకు సమర్పించారు. ఆ నివేదికను నేడు హైదరాబాదు శాసన సభవారు అమోదించారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు, ప్రజాతంత్ర సంఘటనకు చెందిన శాసనసభ్యుడు ఆయనను అరెస్టు చేసిన సబినస్పెక్టరు సీతారామయ్య దర్శిలానుండి ఆంధ్ర ప్రాంతానికి బదిలీ అయ్యారు.

సీతారామయ్యను అభినందించడం కోసం సభవారి ముందు హాజరుపరచాలని సభాహక్కుల సంఘంవారు సిఫార్సుచేశారు. కాని ఆయనను హైద్రాబాదు శాసనసభముందు హాజరుపరచజాలనుని ఆంధ్రప్రభుత్వం తెలిపింది. కనుక ఆయన ఎప్పుడైనా సరే హైద్రాబాదు రాష్ట్రంలో అడుగు పెడితే వెంటనే అరెస్టుచేయవలసిందిగా స్పీకర్ వారంటు జారీ చేయాలని హక్కుల సంఘంవారు సూచించారు.

సబినస్పెక్టరు నరసింహారావుగారిని అరెస్టు చేయగానే ఈ హక్కుల సమస్యను ప్రతిపక్ష నాయకుడు శ్రీ దేశపాండే సభలో ప్రస్తావించారు. అరెస్టు చేసిన వెంటనే ఆ సమాచారాన్ని స్పీకరుకు సబిన్‌స్పెక్టరు తెలియపరచలేదని కనుక అది సభాహక్కులకు భంగకరమనీ ఆయన చెప్పారు. అంతట స్పీకరు ఆసమస్యను హక్కుల సంఘానికి నివేదించారు. సభా హక్కులకు భంగంకలిగించిన సీతారామయ్యను అభినందించడానికి సభవారిముందు హాజరు పరచాలని అపుడు హక్కులసంఘంవారుసిఫార్సు చేశారు. ఆసిఫార్సుతోవున్న హక్కుల సంఘ నివేదికను సభవారు 1952డిసెంబరులో ఆమోదించారు.

ఇదిలావుండగా ఈ లోపున సీతారామయ్యను మద్రాసురాష్ట్రంలోని విశాఖపట్నానికి బదిలీ చేశారు.

అప్పుడు రాష్ట్రప్రభుత్వం ఆసీతారామయ్యను తమ శాసనసభముందు హాజరు పరచ వలసిందని మద్రాసు ప్రభుత్వాన్ని కోరింది. ఈ విషయమై అటూ ఇటూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూ వుండగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. మద్రాసు ప్రభుత్వం ఆ కవిలెకట్ట నంతనీ ఆంధ్రప్రభుత్వానికి దభలు పరిచింది.

అప్పుడు ఆంధ్రప్రభుత్వం సీతారామయ్యను తామే అభినందిస్తామని హైద్రాబాదు ప్రభుత్వానికి తెలియపరిచింది. కాని సభవారు సీతారామయ్యను ఈ సభలోనే అభినందించాలని నిర్ణయించారు. ఆంధ్రప్రభుత్వం ఆ పనినిఅక్కడే చేస్తామంటుంది. అందుకని ఈ సమస్యను స్పీకరు తిరిగి 1956 లో సభవారికే నివేదించారు. సభవారు దాన్ని సభాహక్కుల సంఘానికి పంపించారు.

దానిమీద హక్కుల సంఘంవారు ఇప్పుడు మరొక నివేదికను సమర్పించారు. పరాయి రాష్ట్రంలో వున్న సీతారామయ్యను ఇక్కడకు రప్పించే అధికారం శాసనసభకు లేదనీ, స్పీకరు వారంటు జారీచేసినప్పటికీ దాన్ని, రాష్ట్రం వెలుపల నున్న వ్యక్తి అందజేయడం సాధ్యంకాదని ఆ నివేదికలో పేర్కొన్నారు.

అందుకని సీతారామయ్యను యీ సభ ముందు హాజరు పెట్టవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రభుత్వంతో తిరిగి ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రారంభించ వలసిందిగా స్పీకరు కోరాలని వారు సిఫార్సుచేశారు.

ఆంధ్ర ప్రభుత్వం ఏకారణంవల్లనైనా సీతారామయ్యను ఈ శాసన సభముందు హాజరుపరచజాలనిపక్షంలో సీతారామయ్య రాష్ట్రంలో అడుగు పెట్టగానే అతణ్ణి అరెస్టు చేయవలసిందని స్పీకరు వారంటు జారీచేయాలని సలహా ఇచ్చారు.

ఈ నివేదికను హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ దేవీసింగ్ చౌహాన్ సభవారికి నివేదించారు.

దానిమీద ప్రతిపక్షనాయకుడు శ్రీ దేశపాండే ప్రసంగిస్తూ తాము నివేదికతో ఏకీభవిస్తున్నామన్నారు. కాగా ఈ అభియోగానికి సంబంధించిన సూత్రం చాలా ప్రధానమైనది కాబట్టి దీని విషయమై స్పీకర్లసభలో చర్చ జరిపి ఒక నిర్ణయానికి రావాలని సూచించారు.

ఆంధ్రప్రభుత్వం సీతారామయ్యను ఈ శాసనసభముందు హాజరు పెట్టలేకపోవడం శోచనీయం అని ఆయన అన్నారు.

యునైటెడ్ పీపుల్స్ ఫ్రంటు నాయకుడు శ్రీ ఉద్ధవరావు పాటిల్ మాట్లాడుతూ ఈ సమస్య సభాగౌరవ ప్రతిష్టలకు సంబంధించినదనీ దీని పరిష్కారానికి రాష్ట్రాల సరిహద్దు లడ్డురావడం శోచనీయమనీ అన్నారు. ఇటువంటి సందర్భాలలో అనుసరించదగు పద్ధతిపై నిర్ణీతమైన నియమావళిని తయారు చేయడం అవసర మన్నారు.

పంచాయితీల కాలపరిమితి

పెంచబోమని ముఖ్యమంత్రి వివరణ

కర్నూలు, మార్చి 6

పంచాయితీల కాలపరిమితి మూడు సంవత్సరములనుండి అయిదు సంవత్సరాలకు పెంచడం వీలుపడదనీ, భూమిపన్నులు నూటికి 12½ వంతులు పంచాయితీలకివ్వడంకూడా సాధ్యపడదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర పంచాయితీల సంఘంవారి రాయబారవర్గానికి సమాధానం చెబుతూ తెలియజేశారు.

అయితే పంచాయితీలకు చేపలు పట్టించుకొనే హక్కు, స్థానిక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు మూడు నెలల వ్యవధి హెచ్చించడానికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలియజేశారు.

రాయబారవర్గంలో రాష్ట్ర పంచాయితీలసంఘ కార్యదర్శి శ్రీ వడ్డి ముత్యాలరావు, జవ్వాది లక్ష్మయ్య నాయుడు, వి. కోదండరామిరెడ్డి, పి. వెంకటేశ్వర్లు, డి. శ్రీరామమూర్తి బి. రత్నసభాపతి, వి. గోపాలకృష్ణ, టి. ఎల్. ఎస్. రెడ్డి తదితరులున్నారు.

తుంగభద్ర ఇండస్ట్రీస్ యూనియన్

ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధించడానికి ఏర్పాటు

కర్నూలు, మార్చి 6

తుంగభద్ర ఇండస్ట్రీస్ (వనస్పతి) కార్మిక సంఘాన్ని అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అనుబంధిస్తూ సంఘ విస్తృత సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు మాట్లాడుతూ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యక్రమాలను వివరించారు. ట్రిబ్యునల్ తీర్పునుఫ్యాక్టరీలో పనిచేసేవారందరికీ ఎలా వర్తింపజేసుకోవాలో తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమావేశం

పట్టణ మునిసిపల్ వర్కర్సు యూనియన్ కార్యకర్తల సమావేశంలో శ్రీ జోశ్యభట్ల మాట్లాడుతూ గత కొలది సంవత్సరాలుగా కార్మికులు ఎన్నో పోరాటాలు సల్పి, ఎంతోమంది కార్మికులను బలియిచ్చి కొన్ని చట్టాలను చేయించుకొన్నారనీ, ఈ పోరాటాలను ఆదర్శంగా తీసుకొని కార్మికవర్గం ఐక్యతతో తన కోర్కెలను నెరవేర్చుకోవాలని అన్నారు.

విశాఖ ఆస్పత్రి పనివారల వివాద పరిష్కారానికి కృషి

ప్రజారోగ్యశాఖ డైరెక్టరుతో రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకుల సంప్రదింపులు

(విశాలాంధ్ర విలేఖరి)

కర్నూలు, మార్చి 7

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు, శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు, ప్రజారోగ్యశాఖకార్యదర్శి శ్రీ అనంతరామన్‌గారిని, ఉపకార్యదర్శిని నిన్న కలుసుకొని విశాఖ కింగ్ జార్జి ఆస్పత్రి పనివారల సమ్మెనోటీసును గురించి, వారి కోర్కెల గురించి చర్చించారు.

రోగులను దృష్టిలో పెట్టుకొన్న పక్షాన సమ్మె విషమ ఫలితాలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం కూడ సమ్మె జరగకుండ వుండడానికి తగు సూచనలతో ముందుకు రావాలని కోరారు. అందులకు ముఖ్యంగా లోగడ ఒప్పందం మరతులను అమలు జరపడం చట్టబద్ధ ట్రేడ్‌యూనియన్ కార్యకలాపాలకుగాను తొలగించిన యూనియన్ కార్యదర్శి మరి ముగ్గురు కార్యకర్తలను వెంటనే పనిలోకి తీసుకోవాలని కోరారు. దాని పై ఆరోగ్యశాఖ కార్యదర్శి సమాధానం యిస్తూ అగ్రిమెంటు, తదితర కోరికలపై కొన్ని సిఫార్సులు చేశామనీ, కార్మికులను తొలగించిన విషయం కూడ పరిశీలన చేస్తామని చెప్పారు. ఈ వివాదం శాంతియుత పరిష్కారానికి గాను కార్మిక ప్రతినిధులు వైద్యశాఖ డైరెక్టరు, మంత్రిగారు, ఈ శాఖ కార్యదర్శి ఉపకార్యదర్శులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని కార్మిక నాయకులు సూచించారు. అందుపై కార్యదర్శి ఈ విషయాన్ని మంత్రితో చర్చించవలసినదని అన్నారు. ఈ సూచన నుంచిడేనని అభిప్రాయాన్ని వెలుబుచ్చారు.

ఈ ఏడాదినుంచీ కన్నడ కళాశాలల్లో జూనియర్ ఇంటర్మీడియట్ విద్యాబోధ అంతా కన్నడంలోనే జరుగుతుంది.

మోటారుపనివారల, హైవేస్ పనివారల కోర్కెలు

అధికారుల వద్దకు రాయబారం

కర్నూలు, మార్చి 16

ఆంధ్రరాష్ట్ర హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగార్లు పనివారల కోర్కెలను గురించి పబ్లిక్ వర్క్సు శాఖా కార్యదర్శి శ్రీ సుబ్రహ్మణ్యంగారిని, ఉపకార్యదర్శి శ్రీ కోదండరామన్‌గారిని నిన్నను కలుసుకొని లోగడ యూనియన్ యిచ్చిన మెమొరాండంపై ప్రభుత్వం ఎట్టి చర్యలను తీసుకున్నదీ అడిగారు.

కార్మికులకు సర్వీసు నిబంధనలు ఏర్పాటు చేయాలని, ఆదివారం సెలవు ప్రభుత్వ సెలవులు సెలజీతము తీసుకొనే పర్మనెంట్ జీడు పనివారలకందరికి ఇవ్వాలని; డ్రైవర్లు, క్లీనర్లు మొదలగు వారిని లోగడ ప్రభుత్వం నిర్ణయించిన స్కేళ్ళ ప్రకారం ఇంక్రిమెంట్లు లెక్కగట్టి ఇవ్వాలని క్రింది అధికారులకు సూచనలు పంపినట్లు కార్యదర్శి తెలిపారు. రాష్ట్ర సర్వీసుగా చేసేవిషయంలో ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయం తీసుకోవలేదని చెప్పారు. మేస్త్రీలలో ఒకభాగాన్ని రాష్ట్ర సర్వీసుగా చేయాలని చీఫ్ యింజనీరు వద్దనుండి సూచనలు వచ్చాయని, అటుపిమ్మట డ్రైవర్లు క్లీనర్లు మజ్దూరులను రాష్ట్ర సర్వీసు చేసే విషయం ఆలోచించబడుతుందని చెప్పారు. రాష్ట్రసర్వీసు చేయడంతో భూయపు ఉద్యోగాలు, స్కేళ్ళు, సెలవులు, గ్రాట్యూటీలు వగయిరా తదితర సమస్యలన్నీ పరిష్కరించబడుతాయని తెలిపారు. అక్రమపొలగింపుల విషయంలో ఆ యా ఇంజనీర్లతోనే పరిష్కరించుకొనడానికి ప్రయత్నం చేయాలనీ, ఇంజనీరువల్ల కాన పక్షాన ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పారు.

మోటారు కార్మికుల కోర్కెలు

ఆంధ్ర మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు కార్మికశాఖా కార్యదర్శి శ్రీ ప్రసాద్‌గారిని కలుసుకొని పశ్చిమగోదావరిజిల్లాలో అమలు జరుగని మోటారు కార్మికుల అవార్డును గురించి ఒక మెమొరాండము ఇచ్చి వాటిపై చర్చించారు. కార్యదర్శి వాటిపై సమాచారాన్ని తెప్పించుకొని తగు చర్య తీసుకొంటామని చెప్పారు. విశాఖ హాస్పిటల్ పనివారల కోర్కెలను గురించి కూడ కమిషనర్ వద్దనుండి రిపోర్టు రాగానే ప్రజారోగ్యశాఖ కార్యదర్శితో కలసి ఆ వివాద పరిష్కారానికి ప్రయత్నం చేయగలమని చెప్పారు. ఉయ్యూరు తదితర కార్మిక సమస్యలపై లేబర్ కమిషనరు, మంత్రిగారులతో చర్చించిన తరువాత తెలియ

పడమటిఆసియాలో శాంతికి దోహదం

జనరల్ గ్లబ్ బర్తరఫ్‌పై మాస్కో రేడియో వ్యాఖ్య

లండన్, మార్చి 4

బాగ్దాద్‌లోని అరబ్బు సేన సర్వాధిపతిగా ఉండిన జనరల్ గ్లబ్‌ని హుస్సేన్ రాజు బర్తరఫు చేయడం, "విజ్ఞతతోనూ, దేశభక్తితోనూ కూడుకున్న అరబ్బు నిర్ణయం" అని మాస్కో రేడియో నేడు అభినందించింది. "పడమటి ఆసియాలో శాంతి స్థాపనకు ఈ చర్య పూర్తిగా దోహదకరం" అని అన్నది.

"జనరల్ గ్లబ్ వలసపెత్తందారులకు నమ్మినబంటు. బాగ్దాద్ సైనికకూటమిలో జోర్డానుని ఇరికించేందుకు డిసెంబరులో ఇతనెంతగానో ప్రయత్నించాడు," అని మాస్కో రేడియో వ్యాఖ్యానించింది.

బజారుధరలు

విజయవాడ, మార్చి 7

(మధ్యాహ్నం గం. 1 వరకు)

బంగారం ధరలు

సేలిమి పాట్లా	100	0 0
మూసా	100	0 0
నవరసు	65	0 0
కెండి 100 తులములు	177	0 0
1 తులము	1	13 0

ధాన్యం ధరలు

పాతవి మాత్రమే

24 నెంబరు	24	0 0
కంకసన్నాలు	22	0 0
12 నెంబరు	21	8 0
అక్కుళ్ళు	21	8 0
కనుమ	21	8 0
కొణామణి	21	8 0

బియ్యం ధరలు

24 నెంబరు	52	0 0
కంకసన్నాలు	48	0 0
12 నెంబరు	47	0 0
అక్కుళ్ళు	47	0 0
కనుమ	46	8 0
కొణామణి	46	8 0

అపరాల ధరలు

మినుములు 240 పౌనులు	57	8 0
కందులు	35	0 0
నల్లపెసలు (మాగాణి)	40	0 0
పచ్చపెసలు 280 పౌ॥	45	8 0
పచ్చపెసలు(మెట్టవి) 26/-	43	0 0
సెనగలు (దేశవాళి)	37	0 0
సెనగలు (పంజాబు)	33	8 0
పనియాలు 90పౌనులు 31/-	32	0 0
ఉలవలు	31	8 0
ఆముదాలు	31	0 0
పంచదార (ఉయ్యూరు)	89	5 6
బెల్లం మణుగు	3 10 0	4 4 0
మిర్చి ,, 18/-	28	0 0
నీరుల్లి ,,	1 9 0	1 12 0
వెల్లుల్లి ,,		4 8 0
చింతపండు	5 4 0	6 12 0
నువ్వుల నూనె (మణుగు)	20	0 0
కొబ్బరినూనె డబ్బా	24	4 0
తేరు సెనగపప్పు177పౌ॥	50	51 12 0
,, నూనె మణుగు	14	8 0
,, కేక్ 160 పౌ॥	13	12 0
,, వడ్లపిండి 160 పౌ॥	15	4 0
కొబ్బరికాయలు1,000కి	150	0 0
పసుపు పుట్టి 200/-	270	0 0
పంచులు 100	103	8 0
,, ,, వాయిదా	99	8 0

వెలువడుతున్నది

విశాలాంధ్ర ఏర్పడమన్నది. ముక్కోటి తెలుగు ప్రజలను ఒక రాజ్యం క్రిందకు తేవడానికి మొదట కృషిచేసిన గౌరవం కాకతీయులది. అయితే మత విద్వేషాలవల్లా, శత్రురాజుల దండయాత్రలవల్లా ఆ మహాదాశయం నెరవేరలేదూ, ఆ మహారాజ్యం విచ్ఛిన్నమైంది.

ఈ విచ్ఛిత్తికగల సాంఘిక, మనైకకారణాలను చారిత్రక ప్రమాణాలతో చిత్రించిన నవల.

ప్రతాపరుద్రీయం

రచన: బొప్పలూరి రాధాకృష్ణమూర్తి

పేజీలు : 216 సాదాప్రతి 2-4-0 మేలుప్రతి 2-12-0

పోస్టేజి అదనం

ప్రతులకు

విశాలాంధ్ర ప్రచురణాలయం

బకింగ్‌హామ్‌పేట పోస్టు - - విజయవాడ - 2

పీపుల్స్ బుక్ హౌస్

నిజాంషాహిరోడ్డు - - హైద్రాబాద్

కమతాలకు పరిమితితోబాటు ఆదాయాలకు కూడా పరిమితి

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుని సూచన

న్యూఢిల్లీ, మార్చి 6

జనరల్ బడ్జెట్‌పై నేడు రాజ్యసభలో చర్చ కొనసాగినప్పుడు శ్రీ సుందరాలాల్ పరీఖ్ (కాంగ్రెసు-బొంబాయి) ప్రసంగిస్తూ ఆదాయాలపై మరింత పన్నును విధించేందుకు బదులుగా వచ్చిన ఆదాయాలను తప్పనిసరిగా డిపాజిట్టుచేయమని ప్రభుత్వం కోరడం బాగుంటుందని సూచించారు. పత్తిగింజల నూనెపై ఎక్సైజు సుంకాన్ని మినహాయించడం అవసరమని సూచించారు.

డాక్టర్ హృదయనాథ్ కుంజ్రూ (స్వతంత్ర) ప్రసంగిస్తూ రక్షణ సర్వీసుకొన్సిల్‌ను ఏర్పరచాలన్న తన సూచనను గురించి ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.

శ్రీ విజయసింగ్ (కాంగ్రెసు-రాజస్థాన్) వ్యవసాయ రంగాన్ని అభివృద్ధిచేయాలని కోరారు. కమతాలకు పరిమితిని నిర్ణయించడంతోపాటు ఇతర రంగాల్లోవున్న వారి ఆదాయాలకూడా పరిమితిని నిర్ణయించాలన్నారు.

శ్రీ హెచ్. పి. సర్జేనా (కాంగ్రెసు-యు. పి.) కేంద్రంలో ఆరోగ్య విద్యామంత్రిత్వ శాఖలను రద్దు చేయాలని సూచించారు. నిరుద్యోగ సమస్యను కొంతవరకు తగ్గించాలంటే ప్రభుత్వం కార్వే కమిటీ సిఫారుసులను అమలు జరపాలన్నారు.

శ్రీ బి.కె.పి. సిన్హా(కాంగ్రెసు)-బీహార్) రక్షణ పరిశ్రమను అభివృద్ధి చేసుకోవలసిన ఆవశ్యకతగలదనికొక్కి చెప్పారు. ఆయుధాలకోసం ఒకే దేశంపై ఆధారపడటం అంత మంచిది కాదన్నారు.

శ్రీ ఆర్. సి. గుప్త (కాంగ్రెసు యు. పి.) సాంకేతిక విద్యకోసం రాష్ట్రీ ప్రభుత్వాలకు హెచ్చు గ్రాంట్లను కేంద్రం మంజూరు చేయాలన్నారు. కాశ్మీర్, గోవా సమస్యల దృష్ట్యా మన సైన్యాన్ని, నావికా విమానిక బలగాలను పెంపొందించుకోవాలన్నారు.

శ్రీ కిషన్‌చంద్ (ప్ర. సో. -హైద్రా) ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన పన్నులను సమర్థించారు.

"పాత పద్ధతులు ఇపుడు పనికిరావు"

యువకుల సమావేశంలో నెహ్రూ ఉద్బోధ

సుభాష్ నగర్, మార్చి 6

"స్వాతంత్ర్య సాధనముందు మనం విదేశరాజ్యాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. అపుడు స్వాతంత్ర్య సాధన ప్రజలప్రభవ కర్తవ్యమని గాంధీజీ బోధించారు. ఆపరిస్థితులలో తీసుకొన్న చర్యలకు అర్థముంది. కాని ఈ నాడు అదేమార్గాన్ని అనుసరించడంలో అర్థం లేదు" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ భారత యువక సమాజ యువ విభాగాన్ని ప్రారంభిస్తూ పేర్కొన్నారు.

ప్రపంచ సమస్యలు, భారతదేశ సమస్యలు క్లిష్టంగా వున్నవనీ, సరియైన మార్గంలో వాటిని పరిష్కరించుకోవాలనీ నెహ్రూ అన్నారు. అనుభవంద్వారానే మనం పాఠం నేర్చుకోగల మన్నారు.

విద్యార్థులు రాజకీయాలలో భాగస్వాములు కావాలా లేదా అనే ప్రశ్న అర్థరహితమైనదన్నారు. స్వాతంత్ర్య సాధన ముందున్న మన తత్త్వంనుంచి బయటపడలేనివారే ఇలాంటి ప్రశ్న వేస్తున్నారన్నారు. చిన్న చిన్న ప్రశ్నలకుకూడా జవాబులు చెప్పలేని వారు, ప్రపంచ సమస్యలను ఎదుర్కోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ విధంగా వారు నవ్వులపాలవుతున్నారు అని ప్రధాని పేర్కొన్నారు.

"విప్లవానికి అర్థం సంఘం తనకు సరిపడని పాతచుట్టలను తీసేసుకుని, కొత్తదుస్తులను వేసుకోడమే. ఈ రెండు కాలాలమధ్య, సమాజం నగ్నంగా బట్టలు లేకుండా వుండవలసి రావచ్చు. అపుడు దానికి జ్వరంకూడా రావచ్చు. ఈ పరిస్థితులలో అసలు సమాజం ధరించే దుస్తులలోనే మార్పులు తీసుకురావడం మెరుగు."

తర్వాత భారత కమ్యూనిస్టులను ప్రస్తావించి, విప్లవం అంటే వారి మనస్సులో రష్యాలో నల్లభై ఏళ్ళ క్రితం జరిగిందేనన్నారు. ఈలోగా ఎన్నో మార్పులు జరిగాయన్నారు. శాంతి యుతంగానూ, పార్లమెంటరీ మార్గాలతోనూ, సోషలిజం తీసుకురావచ్చునని రష్యన్ నాయకులు ఇటీవల సోవియట్ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో చెప్పారు. మారుతున్న ప్రపంచంలో తాముకూడా మారగలమనివారు నిరూపించుకొన్నారు. వారా ప్రకటన చేసినందువల్ల భారత కమ్యూనిస్టుల కాళ్ళక్రింద మట్టి కరిగిపోయింది అని నెహ్రూ అన్నారు.

"సోషలిస్టు తరహా సమాజం వివరాలు చెప్పమని ప్రజలు నన్ను కోరుతుంటారు. అసలా వివరాలు నాకు తెలియవు. వివరాలన్నింటినీ తయారుచేసి పెట్టేస్తే, ప్రజలు షిడివాద ధోరణిలోకిదిగి, తమ మనస్సుకు సంకెళ్ళు వేసుకుంటారు. అన్ని తరహాలకు చెందిన 36 కోట్లు ప్రజలున్న మనదేశంలో అందరికీ ఆమోదయోగ్యమయ్యే సమాజాన్ని నిర్మించడం కష్టం." అని నెహ్రూ చెప్పారు.

బడ్జెట్ అంకెల గందరగోళం

పరిశీలించడానికి గోష్టి

జరుపుతారట

కర్నూలు, మార్చి 6

బడ్జెట్ పత్రాలు ఎవ్వరికీ అర్థం కాకుండా వున్నాయని సభ్యులు చేసిన విమర్శల దృష్ట్యా, ఆర్థికశాఖ అధికారులతో, శాసన సభ్యులతో త్వరలో గోష్టి జరుపుతామని, ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు శాసనసభలో ప్రకటించారు.

బడ్జెట్ మెమొరాండం నిరుటికన్నా మూడువందల పేజీలు పెరిగినప్పటికీ, అందువల్ల ప్రయోజనమేమీ కనబడ్డంలేదని శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, పి. యస్. అప్పారావు ప్రభృతులు నిన్న సభలో విమర్శించారు.

శ్రీ టి. యస్ వెంకట్రావు సుబ్బారెడ్డి ఇప్పటికన్న లెక్కలు సరళంగా వుంటే సభ్యులకు ఉపయోగకరంగా వుంటుందన్నారు. వీటన్నింటి దృష్ట్యా ముఖ్యమంత్రి నేడు పై ప్రకటన చేశారు.

బాలికాపహరణ కేసు త్రోసివేత

కొవ్వూరు, మార్చి 5

పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా చిన్నాయగూడెం గ్రామానికి చెందిన మేడిశెట్టి కాంతమ్మ అనే తొమ్మిది సంవత్సరాల వయస్సుగల బాలికను అదే గ్రామానికి చెందిన పుచ్చకాయల వీరన్న, బొట్టా గోపన్న అనేవారు 1955 జూన్ 15 వ తేదీ తేదీ రాత్రి బలవంతంగా ఎత్తుకపోయి పోతవరం గ్రామంలో ముక్కుడి రాములు అను నతనికి వివాహం చేశారని పెట్టిన కేసు ఏలూరు అడిషనల్ అసిస్టెంటు సెషన్స్‌జడ్జి కోర్టులో ఫిబ్రవరి 27, 28, 29 తేదీలలో విచారించబడింది. మార్చి 3 వ తేదీన తీర్పు చెప్పారు.

పుచ్చకాయల వీరన్న, బొట్టా గోపన్న గారలు నేరస్తులు కారని జడ్జి విడుదల చేశారు. కొవ్వూరు మేజిస్ట్రేటు కోర్టువారు ఈ కేసును సెషన్సు విచారణకు పంపేటప్పుడే ముక్కుడి రాములు నేరస్తుడు కాడని తగ్గించివేశారు.

ఈ కేసులో శ్రీ గెడారఘునాయకులు మొదలైన 16మంది ప్రాసిక్యూషన్ సాక్షులు, అయిదుగురు డిఫెన్సు సాక్షులు విచారించబడ్డారు.

ప్రధానోపాధ్యాయిని పదవినుండి తగ్గింపు

చెల్లదని హైకోర్టులో దావా

గుంటూరు, మార్చి 2

అనకాపల్లి మునిసిపల్ కమిషనర్ మునిసిపల్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎ. సరస్వతమ్మగారిని సహాయోపాధ్యాయిని పదవికి తగ్గించి, ఆ స్థానంలో శ్రీమతి ఎస్. సుందరమ్మగారిని ప్రధానోపాధ్యాయినిగా నియమించారు. ఈ ఉత్తరువు చెల్లనేరదని శ్రీమతి ఎ. సరస్వతమ్మగారు పెట్టిన రిట్ అప్పీలును ఆంధ్ర హైకోర్టువారు దాఖలు చేసుకొన్నారు.

కోటిపల్లి - రాజమండ్రి లైనులో బస్సు బోల్తా

తూర్పుగోదావరిజిల్లా మోటారు కార్మిక నాయకుని మృతి

రాజమండ్రి, మార్చి 5

తూర్పు గోదావరిజిల్లాలోని కోటిపల్లి - రాజమండ్రి లైనులో కడియం వద్ద టపాబస్సు బోల్తాపడింది. ఫలితంగా డ్రైవరు శ్రీ పప్పల రాజవరపాలు గారితోపాటు నురోకు బాలుడు మరణించారు. మరికొందరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

మొన్న సాయంత్రం కోటిపల్లి నుంచి వస్తున్న టపాబస్సు కడియం దాటగానే రోడ్డుకు అడ్డంగా 14సంవత్సరాలబాలుడు అకస్మాత్తుగా రావటంవల్ల అతన్ని ప్రమాదంనుండి తప్పించేందుకుచేసిన ప్రయత్నంవల్ల ఈ దుర్ఘటన ప్రాప్తించింది. రోడ్డుకు ఒకవైపున గొయ్యి, రెండోవైపున కాలువ. పిల్లవాడు తబ్బిబ్బు కావడంతో డ్రైవరు ఆత్రంలో కాలువవైపుకు బస్సును త్రిప్పాడు. బస్సు మూడు బోల్తాలుకొట్టి కాలువలో పడిపోయింది.

డ్రైవరు శ్రీ రాజవరపాలుగారికి తలమీద బలమైన దెబ్బతగిలి మరణించారు. వీరితోపాటు 15 సంవత్సరాల పిల్లవాడుకూడా వెంటనే మరణించాడు. కండక్టరు షేక్ నూరుద్దీన్ గారికి గుండెపై తీవ్రమైన దెబ్బతగిలింది. వీరిని ఆసుపత్రిలో చేర్చారు. మరో పోలీసుకానిస్టేబిలు, ఆతని వెంటనున్న పైలీకి, ఆరుగురు స్త్రీలకు దెబ్బలు తగిలాయి.

శ్రీ రాజవరపాలుగారు తూర్పుగోదావరిజిల్లా మోటారు వర్కర్సు ఫెడరేషన్ కోశాధికారి.

జోహార్లు

శ్రీ వరపాలుగారి మరణవార్త అంతగానే సంతాపజనకంగా తోటి కార్మికులు బస్సులన్నిటినీ ఆపుచేశారు. ప్రయాణీకులలో తమవద్దనున్న ప్రథమ చికిత్ససందులతో కట్లుకట్టి ఆసుపత్రికి చేర్చారు.

నిన్న మధ్యాహ్నం 2½ గంటలపాటు 200 కు పైగా బస్సు కార్మికులు పనులు కట్టిపెట్టి మృతకీర్తునికి అంత్యక్రియలు జరిపించారు. యూనిఫాం నిధినుండి మృతుడిగారి కుటుంబానికి, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కండక్టరుకు సహాయం చేయాలని సంకల్పించారు.

పోలెండ్ కళాకారుల ప్రతినిధివర్గం

మద్రాసు కార్పొరేషన్ పౌరసన్మానం

మద్రాసు, మార్చి 6

మనదేశంలో పర్యటిస్తున్న పోలెండ్ కళాకారుల ప్రతినిధివర్గానికి నేడు మద్రాసు కార్పొరేషన్ పౌరసన్మానం జరిపింది. పదముగ్గురు సభ్యులున్న ఈ ప్రతినిధివర్గంలో సంగీత శాస్త్రజ్ఞులు, రచయితలు, తదితరులున్నారు.

పౌర సన్మానపత్రం సమర్పిస్తూ మేయర్ శ్రీ వి.ఆర్.రామనాథయ్యర్, సాంస్కృతిక ప్రతినిధివర్గాల మార్పిడి వివిధ దేశాలమధ్య ఇతోధిక అవగాహనకు తోడ్పడుతుందన్నారు.

సన్మాన పత్రానికి జవాబిస్తూ పోలిష్ ప్రతినిధివర్గ నాయకుడు జాన్ కోలోల్ వెడ్డే, పోలెండు, భారత దేశాలమధ్య సంబంధాలను పటిష్టం చేసే విషయమై భారతీయ మిత్రులతో సంప్రదించడానికి తాము ఈ దేశం వచ్చామన్నారు. ఉభయ దేశాలు పోరాటాలు జరిపి, స్వాతంత్ర్యం సాధించుకున్నాయి. అందుచేత పోలెండు పంచశీలాలను హర్షించడంలో ఆశ్చర్యం లేదన్నారు.

విదిధరంగాలలో ఉభయ దేశాల మధ్యసహకారాన్ని అభివృద్ధి చేసేవిషయమై, ప్రధాని నెహ్రూతో తాము చర్చలు జరిపామన్నారు.

భారత ప్రభుత్వ ఆహ్వానంపై మన దేశంలో నాలుగు వారాలపాటు పర్యటించడానికి ఈ ప్రతినిధి వర్గం వారు వచ్చారు.

వియత్నామ్ యుద్ధ విరమణపై తిరిగి సమావేశం

బ్రిటనుకి సోవియట్ సూచన

మాస్కో, మార్చి 5

వియత్నాం యుద్ధ విరమణ ఒడంబడిక సక్రమంగా అమలు జరుగుతున్నదీ లేనిదీ సాకల్యంగా చర్చించేందుకు అగ్రరాజ్యాల సమావేశం తిరిగి జరపాలని చైనా, ఉత్తర వియత్నామ్ ప్రభుత్వాలు చేసిన ప్రతిపాదనను వెనుకటి జెనీవా సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహించిన సోవియటు బ్రిటిష్ ప్రభుత్వాలు రెండూ ఆమోదించి బలపరచాలని సోవియట్ ప్రభుత్వం నేడు బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరింది.

ఈవిషయాన్ని సోవియట్ వార్తా సంస్థ టాస్ తెలిపింది.

వెనుక జెనీవాసమావేశంలో జరిగిన వియత్నామ్ యుద్ధవిరమణ ఒడంబడికను ఖచ్చితంగా అమలు జరిపేందుకు తగిన చర్యలను గురించి ఈ సమావేశంలో ఆలోచించాలని సోవియట్ ప్రభుత్వం కోరింది.

శంకవరం గ్రామంలో అగ్నిప్రమాదం

హరిజనపాలెంలో 24 ఇండ్లు దగ్ధం

కనిగిరి, మార్చి 5

నెల్లూరుజిల్లా కనిగిరి తాలూకా శంకవరం గ్రామం హరిజనపాలెంలో మొన్న సాయంకాలం అగ్నిప్రమాదం సంభవించి 24 ఇండ్లు భస్మీపటలమయ్యాయి. శంకవరం, చింతలపాలెం బైతు-కూలీలు అంతా పోయి మంటలను ఆర్పడానికి శాయశక్తులా పాటుపడ్డారు. దర్జరగా నున్న బావులలో నీరు అందక వారు యమయాతనలు పడ్డారు.

ఈ హరిజన పాలెంలోనున్న బావిని మరమ్మత్తు చేయించవలసిందిగా హరిజనులు చాలకాలం నుండి పంచాయితీవారిని, ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. కాని యీనాటి వరకు ఎవ్వరూ మరమ్మతు చేయించలేదు. ఆ బావిలో ధారాళంగా నీరు అంది వుంటే ఇంత ప్రమాదం జరిగివుండేది కాదని పలువురు వాపోతున్నారు.

యువకుని దుర్మరణం

తగలబడిపోతున్న హరిజనవాడకు పరుగెత్తుకుపోతూ ఎర్రబల్లి రాజు అనే యువకుడు ప్రమాదవశాత్తు నీరులేని బావిలోపడి ప్రమాదవశాత్తు దెబ్బలు తగిలి చనిపోయాడు.

కంపెనీల చట్టాన్ని వాయిదా వేయాలట

రాజ్యసభలో శ్రీలాల్చంద్ హీరాచంద్ వాదం

న్యూఢిల్లీ, మార్చి 6

కొత్తకంపెనీల చట్టాన్ని అమలు జరిపే తేదీని వాయిదా వేయాలని శ్రీ లాల్ చంద్ హీరాచంద్ నేడు రాజ్యసభలో వాదించారు. కాని రెవెన్యూ ఖర్చుల శాఖామంత్రి శ్రీ ఎం. సి. షా ఆయన అభ్యర్థనను తిరస్కరించారు. మేనేజింగ్ ఏజంట్లను గురించీ, డైరెక్టర్లను గురించీ కంపెనీలవారు తీర్మానాలు చేసుకొనడానికి కావలసిన దానికన్నా ఎక్కువ వ్యవధి వుందన్నారు.

కొత్తచట్టం ప్రకారం కంపెనీలు డైరెక్టర్లను గురించి తీర్మానాలు చేయవలసి వుందనీ, అలా తీర్మానం చేయకపోతే ఆ డైరెక్టర్ల హోదా పోతుందనీకనుక అందుకు వ్యవధి కావాలనీ శ్రీ హీరాచంద్ వాదించారు. ప్రస్తుత చట్టంప్రకారం తీర్మానాలు చేయరచ్చునని ప్రభుత్వ అధినేతమా? అని ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వ అభిప్రాయాలు చట్టంలో స్పష్టంగా వున్నాయని శ్రీ షా జవాబిచ్చారు.

శ్రీ లాల్‌చంద్ : ప్రభుత్వంవారు సరియైన సమాధానం ఇవ్వడంలేదు.

ఉపరాష్ట్రపతి : ప్రభుత్వం సరియైన సమాధానమే ఇచ్చింది. కాగా అది సంతృప్తికరమైనది కాకపోవచ్చును.

శ్రీ షా : ఇక్కడున్నవారందరికీ అన్నివిషయాలూ క్షుణ్ణంగా తెలుసును.

ప్రభుత్వం నిబంధనావళిని ఫిబ్రవరి 28 వ తేదీన గెజిట్‌లో ప్రచురించిందని ఆయన చెప్పారు. సాధ్యమైనంత త్వరలో వాటిని సభవారికి కూడా అందిస్తామన్నారు.

అంతట పలువురుసభ్యులు లేచి ఆ పని ఇంతవరకు ఎందుకుచేయలేదు అని ప్రశ్నించారు. దాని మీద సభాధ్యక్షుడు కలగజేసుకొని "మీరంతా ఈ విషయంలో సంత్రికి మిత్రులు. అయినా ఎందు కిన్ని ప్రశ్నలు వేస్తున్నారు?" అని చెప్పి తర్వాత ప్రశ్నను అందుకొన్నారు.

ప్రభుత్వపు విచ్ఛిన్నకర కార్మిక విధానం

ఎదిరించాలని కార్మికులకు శ్రీ గురుస్వామి విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 6

ప్రభుత్వకార్మిక విధానం ప్రజాతంత్ర పద్ధతులలో నడిచే ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని దెబ్బకొట్టి, ప్రతి పరిశ్రమలోను యజమానుల చెప్పుచేతలలోని కార్మికసంఘాలను, సమాఖ్యలను నిర్మించేదిగా వున్నదని జాతీయరైల్వే కార్మిక సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. గురుస్వామి నేడిక్కడ అఖిలభారత పెట్రోలియం పనివారల మహాసభలో ప్రసంగించుతూ చెప్పారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని నేడు రెండు కొట్టుకుంటున్న పెద్ద ప్రమాదం యిదే. మన శక్తివంతా ధారపోసి ప్రభుత్వంయొక్క విచ్ఛిన్నకర విధానాన్ని వమ్ము చేయాలని శ్రీ గురుస్వామి అన్నారు.

పెట్రోలియం మహాసభకు దేశంలోని అన్ని ప్రాంతాలనుండి ప్రతినిధులు వచ్చారు. సభ ఇంకా నాలుగు రోజులపాటు జరుగుతుంది.

స్పానిష్ మొరాకో ప్రజలపై కాల్పులు

టాంజియర్, మార్చి 6

స్పానిష్ మొరాకోలోని కొన్ని నగరాలలో స్వాతంత్ర్యం కోసంగా ప్రదర్శనలు జరుపుతున్న జాతీయవాదులపై స్పానిష్ సైనికులు మరణశిక్షలు వేసి 11 మందిని కాల్చి చంపినట్టు తెలుస్తున్నది. వీరిలో ఒక స్త్రీ, ఇద్దరు పిల్లలు వున్నారు. 23 మంది గాయపడ్డారు.

అరాచీ అనే చోట ఎక్కువగా ప్రదర్శనలు జరిగాయట. అక్కడ తుపాకులకు ఎంతమంది బలిఅయినదీ వివరంగా తెలియలేదు.

ఉద్రిక్త జనసమూహం పదికార్లను దగ్ధం చేశారట. తర్వాత స్పానిష్ పోలీసుకు నిప్పు పెట్టారట.

సవరణ

"3 వ తేదీ విశాలాంధ్ర పత్రికలో ప్రచురించబడిన పల్లంట్ల హత్యకేసు వార్తలో 5 వ పేరా చివర 'వీర్రాజును కుడిగోక్కలో ప్రక్కటెముకలవద్ద పొడిచాడు అనే వాక్యం తరువాత ఆ సమయంలో 2 వ ముద్దాయి వీర్రాజును చేతులు వెనుకకు విరిచి పట్టుకున్నాడు" అని కలిపి చదువుకోవాలి. —సం.

సభలు సమావేశాలు

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీ నెల 10, 11 తేదీలలో రాజమండ్రిలో జరుగుతుంది. జిల్లా సెక్రటేరియట్ సమావేశం 9 వ తేదీన రాజమండ్రిలోనే జరుగుతుంది.

8-3-56 నుండి

విజయవాడ

ఈశ్వరమహల్‌లో

రోజూ 3 ఆటలు

మరి మీరు చూశారా?

తెనాలి రామకృష్ణ

డైరెక్షన్ B.S.రంగా

ప్రథమ ప్రణాళికా కాలంలో విదేశీ సాయం 300 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 6

ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో భారతదేశానికి లభించిన మొత్తం విదేశీసహాయం మూడువందల కోట్లు.

ఇందులో అత్యధికభాగం అంటే 238 కోట్లు అమెరికా సొమ్ము. దానిలో 129 కోట్లు రుణం. మిగతా విరాళం.

ప్రథమ ప్రణాళిక కాలంలో విదేశీ సహాయం అనే పేరుతో ఆర్థికశాఖవారు ఒక కరపత్రాన్ని ప్రచురించారు. ఆ కరపత్రంలో వున్న వివరాలివి :

1955-56 సంవత్సరాంతానికి ఇందులో 204 కోట్లు మాత్రమే ఖర్చు కాగలవని అనుకొంటున్నారు. అంటే మొత్తం విదేశీ సహాయంలో 94 కోట్ల రూపాయలు ద్వితీయ ప్రణాళికకు వస్తాయి. రుణాల మంజూరీకీ, ఆ రుణాలను వినియోగించవలసిన పద్ధతులను వివరించడానికీ మధ్య వ్యవధి చాలా వుండడంవల్ల ఈ మొత్తాలను పూర్తిగా వినియోగించుకొనడం పడలేదు.

ఆ యా దేశాలు చేసిన సహాయాల వివరాలివి :

అమెరికా : గోధుమల అప్పు 90 కోట్ల 30 లక్షలు. అమెరికా సహాయ పథకం ప్రకారం రుణం 102 కోట్ల 54 లక్షలు. సహాయం 39 కోట్ల 29 లక్షలు.

ఆస్ట్రేలియా : 10 కోట్ల 45 లక్షలు

కెనడా : 35 కోట్ల 64 లక్షలు

న్యూజిలాండ్ : 1 కోటి 19 లక్షలు

ఇంగ్లాండ్ : 50 లక్షలు

నార్వే : 27 లక్షలు

అంతర్జాతీయ బ్యాంకువారు 12 కోట్ల అప్పుకు అనుమతి ఇచ్చారు. పోర్టుభర్మనిధివారు 5 కోట్ల 40 లక్షల సహాయం మంజూరు చేశారు.

రాజ్యసభలో రెల్వే సప్లిమెంటరీ గ్రాంట్లు

న్యూఢిల్లీ, మార్చి 5

1955 - 56 లో రైల్వేలకై 46 కోట్లకు సప్లిమెంటరీ గ్రాంట్లు కోరుతూ రాజ్యసభలో రైల్వేల ఉపమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ బిల్లు ప్రవేశపెట్టారు.

దీనిలో ప్రధానమైన అంశాలు రెండున్నాయి. అరుగుదల తరుగుదల నిధికై పదికోట్ల రూపాయలు. యంత్రాలు, రైలుపెట్టెలు, కర్మాగారాలు మొదలయిన ఆస్తులకోసం పన్నెండుకోట్లూ కోరారు.

1955-56 నుంచి రాబోయే అయిదేళ్ళల్లో రైల్వేశాఖ అరుగుదల నిధి నుంచి 250 కోట్ల రూపాయలు తీస్తారు గనక ఏటా అరుగుదల నిధికి చేర్చే మొత్తం పెంచాలని రైల్వే కన్వెన్షన్ కమిటీ 1954 లోనే సూచించిందనీ, ఏటా 35 కోట్లు రూపాయలు అరుగుదల నిధికి చేర్చవలసియుంటుందని నిర్ణయించిందనీ దానిని ప్రభుత్వం అంగీకరించిందనీ బిల్లు వివరణలో చెప్పారు. తర్వాత రెండో పంచవర్ష ప్రణాళిక కాలంలో అరుగుదల నిధినుంచి 293 కోట్లరూపాయలు తీయవలసి వుంటుందని అంచనా తేలడంచేత ఏటా జరుగుదలసిన మొత్తాన్ని 45 కోట్లు చేయవలసి వచ్చిందన్నారు. దానికి ఈపని కోట్లూ.

రేడియో

విజయవాడ: (357.1 మీటర్లలో) ఉదయం:	మార్చి 9 శుక్ర॥	హైద్రాబాద్: (411.0 మీటర్లలో) ఉదయం :
6-50 స్వాగతము;		6-50 సుప్రభాత్;
6-55 ప్రసారవిశేషాలు;		6-55 కార్యక్రమవివరణ
7-0 (తె. వా.);		7-0 (తె. వా.);
7-15 ఉదయగానం;	8-0 (ఆం. వా.);	7-15 ఉదయగానం;
7-30 మద్రాసువలె;	12-0 కార్మికులకు;	7-45 (క. వా.);
8-0 (ఆం. వా.);	12-30 మద్రాసువలె;	8-0 (ఆ. వా.);
1-0 మద్రాసువలె;	1-0 గీతమాలిక;	8-15 (హిం. వా.);
1-30 గీతావళి;	1-30 (ఆం. వా.);	8-30 ఖయాల్ బాత్;
1-40 హిందీలోవార్తలు	1-40 గీతమంజరి;	8-45 గీతేం;
1-50 (తె. వా.);	1-50 (తె. వా.);	12-30 భజన్, గీత్;
4-0 ఫిల్మ్‌గీతాలు;	2-0 వయొలిన్;	12-50 (మ. వా.);
5-30 నాదస్వరం;	2-15 నాట్యసంగీతం;	1-0 సుమధుర సమయం;
6-0 సంగీత శిక్షణ;	4-0 క్లారినెట్;	1-45 నాదస్వరం;
6-15 (ప్రాం. వా.);	5-30 వి. మాలతి;	1-50 (తె. వా.);
6-25 స్థానికప్రకటనలు;	6-0 (ఆం. వా.);	5-30 భజన్;
6-30 గ్రామస్థులకు;	6-15 (ప్రా. వా.);	5-45 తబ్లా;
7-0 (తె. వా.);	6-25 లలితగీతము;	6-0 మరాఠీలో;
7-15 సంగులరాట్నం;	6-30 గ్రామస్థులకు;	6-30 జాతికార్యాలు;
7-30 సంకీర్తనం;	7-0 (తె. వా.);	6-40 స్థానికప్రకటనలు;
9-0 (ఆం. వా.);	7-15 సంగులరాట్నం;	6-45 గీతావళి — టి. సత్యనారాయణ;
9-15 నాట్యబృందం;	7-30 సంకీర్తనం;	7-0 (తె. వా.);
9-30 గీతమంజరి;	9-0 (ఆం. వా.);	7-15 గ్రామసీమ;
10-30 సమాప్తి.	9-15 ఆంధ్ర ప్రదేశం;	7-45 సంగీతకచేరీ;
	9-30 లలితగీతావళి;	9-0 (ఆం. వా.);
	9-50 వాద్యసంగీతం;	9-15 (ఉ. వా.);
	10-15 వీణ;	9-30 గీతావళి;
	10-30 సమాప్తి.	9-45 తబ్లా,
		10-0 ఖయాల్;
		10-30 సమాప్తి.

మద్రాసు బి. (211.3 మీటర్లలో) ఉదయం :
6-50 స్వాగతము;
7-0 (తె. వా.);
7-15 ఉదయగానము;

ముక్కోటి ఆంధ్రులకూ మోదంచేకూర్చే వార్త

ప్రధాని నెహ్రూ ప్రకటనకు హైద్రాబాదు శాసనసభ ప్రతిపక్ష నాయకుని హర్షం

హైద్రాబాద్, మార్చి 6

విశాలాంధ్ర నిర్మాణానికి కేంద్రప్రభుత్వం నిర్ణయించినదని నిన్న ప్రధాని నెహ్రూ నిజామాబాద్‌లో చేసిన ప్రకటన ఆంధ్రప్రజలందరికీ బ్రహ్మానందాన్ని కలిగించే మహత్తరమైన వార్తని హైద్రాబాద్ శాసనసభా ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. డి. దేశపాండే వర్ణించారు.

ఆయ నింకా యిలా అన్నారు: తెలుగుభాషా ప్రజలంతా ఒకే రాష్ట్రంలో వుండాలని ఆంధ్రప్రజలు 40 ఏండ్లనుండి వాంఛించుచున్నారు. కొండేండ్ల క్రిందట ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడటంతో వారి వాంఛ కొంతవరకు ఈడేరింది. నిన్నటి ప్రధానమంత్రి ప్రకటనతో వారివాంఛ పూర్తిగా ఫలించింది. అందువల్లనే ఇది ఆంధ్రులకు బ్రహ్మానందాన్ని కలిగించే మహత్తర వార్తని నేను హర్షం వెలిబుచ్చుతున్నాను.

ఒకే శాసనసభ, ఒకే మంత్రివర్గం వుంటూ ఉభయ ప్రాంతాల ప్రజల న్యాయమైన ప్రయోజనాలు కాపాడటానికి ఏర్పాట్లు జరగడం కూడా హర్షించదగిన విషయమే. ఇంతకు ముందున్న వివాదాలను ఇక కట్టిపెడదాం. ఇకనుండి తెలుగుప్రజలందరశక్తి యుక్తులన్నీ మహత్తరమైన భౌభాగ్యవంతమైన ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వినియోగపడాలి.

కాశ్మీర్ సమస్యపై అగ్నేయాసియా కూటమి మద్దతు

పాకిస్తాన్ అభ్యర్థన

కరాచీ, మార్చి 6

కాశ్మీర్‌లో సత్వరం ప్లెబిసైట్ జరపాలనే కోర్కెను బలపరచవలసిందిగా, పాకిస్తాన్ నేడు ఆగ్నేయాసియా కూటమిలోని రాజ్యాలను కోరింది.

కూటమి విదేశాంగ మంత్రుల సమావేశంలో తాసీసూచన చేసినట్లు పాక్ విదేశాంగ మంత్రి హమీదుల్ హక్ చౌదరి వెల్లడించారు.

కాశ్మీర్ సమస్యపై తమ వాదనకు భారతదేశం సోవియట్ మద్దతును సంపాదించింది. పాశ్చాత్య రాజ్యాలకు మిత్రంగావున్న పాకిస్తాన్ తన మిత్రులనుంచి మద్దతు సంపాదించుకోవచ్చు అని ఆయన అన్నారు.

ఫఖ్తూనిస్తాన్ సమస్యపై కూడా ఆగ్నేయాసియా కూటమి మద్దతును పాకిస్తాన్ కోరింది.

కాశ్మీర్‌లో ప్లెబిసైట్‌ను కూటమి రాజ్యాలు బలపర్చకపోతే, కూటమికి నష్టం కలుగుతుందని, దాని ప్రభావం బాగ్దాద్ కూటమిపై కూడా పడుతుందని చౌదరి అన్నారట. పాకిస్తాన్ అభ్యర్థనపై రేపు చర్చలు సాగవచ్చు.

ప్రజలనుంచి వేరుపడిన పాక్ ప్రభుత్వం

ముస్లింలీగ్ అధ్యక్షుని విమర్శ

లాహోర్, మార్చి 6

పాకిస్తాన్ ప్రభుత్వం ప్రజలనుంచి పూర్తిగా వేరుపడిపోయిందని, తత్ఫలితంగా ఏజాతీయ సమస్యా పరిష్కారం కావడంలేదని, పాక్ ముస్లింలీగ్ అధ్యక్షుడు సర్దార్ అబ్దుల్ రాబ్ నిష్తార్ నిన్న విమర్శించారు.

మాజీ పంజాబురాష్ట్రానికి చెందిన ముస్లింలీగ్ పార్టీ కార్యకర్తల సభలో ఆయన ప్రసంగిస్తూ, లీగ్‌లో గ్రూపు నాయకులు, కుట్రలు పన్నుతూ తమ ఇష్టంవచ్చినవారితో ఒప్పందాలు చేసుకుంటున్నారని తమ ఇచ్ఛ వచ్చిన ప్రభుత్వాలను ఏర్పరిచి, వాటితో పని అయిపోగానే, వాటిని బర్తరఫ్ చేస్తున్నారని అన్నారు. ఇందువలన సర్వత్రా నిరుత్సాహం వ్యాపించిందన్నారు.

ఒకప్పుడు సజీవ సంస్థగా వున్న ముస్లింలీగ్‌కు ఈనాడు సాంఘిక, ఆర్థిక కార్యక్రమ మేమీ లేదన్నారు.

ప్రజాసభ స్పీకర్ ఎన్నికకు నామినేషన్

ప్రధాని నెహ్రూచే శ్రీ అయ్యంగారిపేరు ప్రతిపాదన

న్యూఢిల్లీ, మార్చి 6

ప్రజాసభ స్పీకర్ పదవికి శ్రీ మావలంకర్ అనంతశయనం అయ్యంగారి పేరును పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ నాయకుడైన ప్రధాని నెహ్రూ ప్రతిపాదించారు. పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీసత్యనారాయణ సిన్హా ఆ ప్రతిపాదనను బలపరిచారు. శ్రీ తులసీదాసు కొల్చంద్ కూడా అయ్యంగారి పేరుమీదే మద్దతు నామినేషను దాఖలు చేశారు. దాన్ని ఫ్రాంక్ ఆంథోనీ బలపరచారు. అయ్యంగారి నామినేషన్ పత్రాలను ప్రజాసభ సెక్రటేరియట్‌కు ఇవాళ అందజేశారు. ఎన్నిక ఏకగ్రీవంగా జరుగుతుందని పార్లమెంటరీ వర్గాలవారు భావిస్తున్నారు. అభ్యర్థులు ఎన్నిక మార్చి 8వ తేదీన జరుగుతుంది.

ఆర్కిటిక్ మహాసముద్రంలోకి అణు ఉష్ణప్రసారం

సోవియట్ శాస్త్రజ్ఞుల ప్రణాళిక

లండన్, మార్చి 4

సోవియట్‌లోని పైనీరియా మూర్పుకొనకూ, అమెరికాలోని అలాస్కా రాష్ట్రానికీ మధ్యనున్న 55 మైళ్ళ తేరంగు జలసంధిపై ఒక డాము నిర్మించి, ఆర్కిటిక్ మహాసముద్రంలోకి అణుశక్తితో ఉష్ణప్రసారానికి అవకాశం ఉన్నదనిచెప్పి, మాస్కో రేడియో, ఆ ప్రణాళికకు సంబంధించిన వివరాలనుకూడా నేడు ప్రసారంచేసింది.

ఈ డాముపైని ఒక రైలు మార్గాన్నికూడా నిర్మించవచ్చుననీ, అది జరిగితే లండన్ నుండి మాస్కోమీదుగా వాషింగ్టన్‌కి సరాసరి రైలు ప్రయాణాలకు అవకాశాలేర్పడుతాయనీ మాస్కో రేడియో తెలిపింది.

ఈ డామ్ అడుగు భాగంలో, పసిఫిక్కు మహాసముద్రం నీటిని ఆర్కిటిక్ సముద్రంలోకి వదిలే స్లూయిజ్‌ల దగ్గర ఉష్ణప్రసారంచేసే అణుశక్తి పరికరాలను అమర్చవచ్చునని తెలిపింది. ఇప్పుడు సంవత్సరంలో అధికభాగం మంచుతో గడ్డకట్టుకుపోయివుండే ఆర్కిటిక్ మహాసముద్రంలో, ఈ ఉష్ణప్రసారం ఫలితంగా చాల ముఖ్యమయిన మార్పులు రాగలవనీ, ప్రస్తుతం మరుప్రదేశాలుగా పడివున్న విశాల ప్రాంతాలలో శీతోష్ణస్థితి మారిపోగలదనీ తెలిపింది.

అయితే ఈ ప్రణాళిక ఆచరణలోకి రావాలంటే సోవియట్ - అమెరికాదేశాల పరస్పర సాంకేతిక సహకారం అవసరమని మాస్కో రేడియో తెలిపింది.

హిమాచలప్రదేశ్ విలీనీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాసోషలిస్టులు

రేవాలో ఉద్యమం ప్రారంభించారు.

రైల్వే టికెట్ రేట్లను హెచ్చించే అవకాశం

ప్రజాసభలో రైల్వే ఉపమంత్రి సూచన

న్యూఢిల్లీ, మార్చి 6

వైళ్ళలో మూడో తరగతిని రద్దుచేస్తున్న ఫలితంగా ఆ తరగతిలో యిప్పటివరకూ ప్రయాణం చేస్తున్నవారికి టికెట్టు రేట్లు పెంచబడవనే హామీ యివ్వడానికి ప్రభుత్వం సంసిద్ధంగా లేదని నేడు ప్రజాసభలో రైల్వేశాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ చెప్పారు.

ఇప్పటున్న మూడో తరగతినే రెండో తరగతిగా మార్చబోతున్నందున ప్రయాణీకులకు అదనంగా సౌకర్యాలు కల్పించుడతాయనీ, అందువలన వారు హెచ్చుగా చెల్లించవలసి రావచ్చుననికూడా శ్రీ అలగేశన్ తన ప్రసంగంలో సూచించారు.

రైల్వే బడ్జెట్‌పై జరుగుతున్న చర్చ సందర్భంలో రైల్వే ఉపమంత్రి శ్రీ అలగేశన్ జోక్యం కల్పించుకొని మాట్లాడిన సందర్భంలో యిలా అన్నారు:

"రైల్వేటికెట్టు రేట్లు హెచ్చించబడవనే హామీని సభవారికి యివ్వడానికి నేను సిద్ధంగా లేను" అని అన్నారు.

రైల్వే కార్మిక సంఘాల తగాదాల్లో ప్రభుత్వం జోక్యం కల్పించుకొంటున్నదన్న శ్రీ వి. వి. గిరిగారి విమర్శనకు శ్రీ అలగేశన్ తన అభ్యంతరం తెలిపారు. రైల్వేమంత్రి సామరస్యంగానే వ్యవహరించుతున్నారనీ, రైల్వే ఫెడరేషన్ నాయకులే కీచులాడుకొంటున్నారని ఆయనన్నారు.

ఈవేళ రైల్వేబడ్జెట్‌పై తిరిగి చర్చ కొనసాగినప్పుడు శ్రీ డి. సి. శర్మ (కాంగ్రెసు - పంజాబు)మాట్లాడుతూ రైల్వేపుస్తకశాలలు చాల అధ్వాన్న స్థితిలో వున్నాయని విమర్శించారు. పంజాబులో కొత్త రైల్వే లైన్లను నిర్మించే విషయంలో కొంత శ్రద్ధతీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. సి. బోస్ (కాంగ్రెసు-బీహార్) లండన్‌నుండి విచారణ కమిటీ సిఫార్సులను అమలు జరిపేటప్పుడు రైల్వే కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో వుంచుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కె.టి.అచ్యుతన్ (కాంగ్రెస్-కేరళ) రైల్వే పరిపాలనలో లంచగొండితనాన్ని పూర్తిగా నిర్మూలించాలని కోరారు. కేరళలోని పోరనూర్‌లో దక్షిణరైల్వే డివిజినల్ ప్రధాన కార్యాలయాన్ని నెలకొల్పాలని సూచించారు.

శ్రీ తులసీదాస్ కిలాచంద్ (స్వతంత్ర) రైల్వేలలో రద్దిని తగ్గించేందుకుయత్నించాలన్నారు. రవాణా సౌకర్యాలను అభివృద్ధి చేయడానికి సరియైన పథకాన్ని రూపొందించాలన్నారు.

శ్రీఆర్. వెంకట్రామన్(కాంగ్రెస్-మద్రాసు) రైల్వే ప్రమాదాలసంఖ్య తగ్గకపోవడం శోచనీయమన్నారు.

శ్రీ ఆర్. పి. నెవతియా (కాంయు. పి.) ద్వితీయ ప్రణాళికలో రైల్వే అభివృద్ధికి తగినంత కేటాయించక పోవడం వలన రద్దీ హెచ్చుకావచ్చుననే భయసందేహాలను వెలిబుచ్చారు.

శ్రీ టి. బి. విఠల్‌రావు (కమ్యూ-హైద్రాబాద్) మాట్లాడుతూ నాగపూర్- హజారాల మధ్య జంట రైలు మార్గాన్ని నిర్మించడం అవసరమని సూచించారు.

శ్రీ యస్. యన్. గురుపాదస్వామి (ప్ర. సో. మైసూరు)రైల్వేల అభివృద్ధి కాంగ్రెసు పార్టీలోని ముఠాల వొత్తిడి ననుసరించి నిర్ణయించడం ఘోరంగా వున్నదన్నారు.

పదిరోజులలో మాలెంకోవ్ బ్రిటన్ సందర్శన

లండన్, మార్చి 6

సోవియట్ ఉపప్రధాని జార్జి మాలంకోవ్ పదిరోజులలో బ్రిటన్ సందర్శిస్తారని ఇక్కడ అధికార వర్గాలవారు నేడు తెలియజేశారు.

మాలెంకోవ్ వచ్చిన మరుసటి నెల రోజులకు ఏప్రిల్ 17వ తేదీన సోవియట్ ప్రధాని బుల్గానిన్, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నికిటా క్రుశ్చేవ్‌లు లండను వస్తున్నారు. బుల్గానిన్, క్రుశ్చేవ్‌లు బ్రిటనులో ఒక వారంరోజు లుంటారని తెలుస్తూంది.

త్రివేండ్రం కార్పొరేషన్‌లో కాంగ్రెస్ ఓటమి

త్రివేండ్రం, మార్చి 6

త్రివేండ్రం మునిసిపల్ కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ 28స్థానాలకు పోటీచేయగా ఆరింటిలో మాత్రమే గెలుపొందింది. అసలు స్థానాలు 40.

ప్రస్తుత కాంగ్రెస్ మేయర్ ఐక్య సంఘటన అభ్యర్థి చేతిలో ఓడిపోయాడు.

ప్రజాసోషలిస్టుపార్టీకి16 స్థానాలు, కమ్యూనిస్టులకు ఆరు స్థానాలు, రికల్యూషనరీ సోషలిస్టులకు నాలుగు స్థానాలు, స్వతంత్రులకు ఎనిమిది స్థానాలు లభించాయి.

కొట్టాయంలో వామపక్షాల విజయం

కొట్టాయం, మార్చి 6

తిరువాన్కూర్-కొచ్చిన్ రాష్ట్రంలోని కొట్టాయం మున్సిపాల్టీ ఎన్నికలలో వామపక్ష ఐక్యసంఘటనవారు అత్యధిక స్థానాలలో గెలుపొందారు. వామపక్షాల ఐక్యసంఘటన వారు నగరసేవాసమితి పేరిట పోటీచేశారు. వీరికి 13 స్థానాలు వచ్చాయి. వామపక్షాలు బలపరిచిన స్వతంత్రులు 7 స్థానాలలో గెలుపొందారు. కాంగ్రెసువారు 11 స్థానాలు గెలుచుకున్నారు.

ఇరెంజల్ మున్సిపాల్టీలో కూడా 10 స్థానాలలో కాంగ్రెసువారు, 4 స్థానాల్లో కమ్యూనిస్టులు, 2 స్థానాలలో స్వతంత్రులు గెలుపొందారు. కున్నంకులం మున్సిపాల్టీలో కాంగ్రెసువారు 9 స్థానాలు, పీపుల్స్ ఫ్రంట్‌వారు 4 స్థానాలు గెల్చుకున్నారు.

రుణగ్రస్త ద్రవ్య విధానం ఆర్థికవ్యవస్థకే ప్రమాదం

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 5

నేడు రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చ జరిగినప్పుడు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్త ఉపన్యసిస్తూ ప్రస్తుత బడ్జెటు ప్రభుత్వాన్ని "స్టాక్ ఎక్స్ఛేంజీల"వైపు పట్టిస్తూందన్నారు.

దేశంలో జాతీయాదాయమూ, ఉత్పత్తి వృద్ధిపొందినందుకు సంతోషం ప్రకటిస్తూ శ్రీ భూపేష్‌గుప్త ప్రజానీకం సృష్టించిన ఈ సంపద అంతా ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు తామే సమాధానం యిస్తూ ఆయన దేశఆర్థికవ్యవస్థను ఈ విధంగా వివరించారు.

"గతపంచవర్ష కాలంలో 780కోట్లు జాతీయాదాయంలో పెరిగింది. దీనిలో 46 వంతులు వ్యవసాయోత్పత్తిలో వచ్చిన పెరుగుదల. ఈ సంపదను సృష్టించిన ఫలితంగా వారికి దక్కినది ధరలు పడిపోవడం, భూములనుంచి బేదఖల్లు, పన్నుల పెరుగుదలూను. మధ్యతరగతులకు లభించిన బహుమతి నిరుద్యోగం. కార్మికులకు లభించినది అదనపు పనిభారం, పనులనుంచి తొలగింపు, జీతాలు పెరక్క పోడమూను. పీటీవలన తేలుతూం దేమిటి? ఈ సంపదను సృష్టించిన ప్రజలకు జాతీయాదాయంలో వారికి ముట్టవలసిన వాటా ముట్టడం లేదనే కదా?

విదేశీపెట్టుబడుల విషయం మీద ప్రసంగిస్తూ శ్రీ భూపేష్‌గుప్త భారత దేశాభివృద్ధికి విదేశీపెట్టుబడి ఏం తోడ్పడిందని ప్రశ్నించారు. రిజర్వ్ బ్యాంకు ఇచ్చిన లెక్కల్ని విస్తారంగా వుదహరిస్తూ ఆయన ఇల్లా అన్నారు.

"విదేశీయ పెట్టుబడులు చాలవరకు అప్రధాన పరిశ్రమలలోకి పోయాయి. వానిలో దోపిడీ బాగా సాగించవచ్చు. అందుకే అట మొగ్గింది.

బ్రిటిష్‌వారి చేతుల్లో భారతదేశ వ్యాపారం

"విదేశ వ్యాపారం ఇంకా ముఖ్యంగా బ్రిటిష్‌వాళ్ళ చేతుల్లోనే వుంది. ఏటా 150 కోట్లరూపాయలు కేవు క్రింద విదేశీ నౌకాకంపెనీలకు చెల్లిస్తున్నాం."

పరిశ్రమలు అభివృద్ధి అయినా పనివారిజీతాలు 1939 నాటి స్థాయిలోనే వున్నాయని వివరిస్తూ ఆయన ఇల్లా అన్నారు:

"ఉత్పత్తి పెరిగింది. కాని జీతాలకుగాను చెల్లించేది తగ్గిపోయింది. లాభాలు ఎక్కువైనాయి. దీని అర్థం ఒక్కటే. పనివారిచేత చాల ఎక్కువ పని చేయించడం వలననే ఈ వృద్ధి కలిగింది.

"కేంద్రమేగాక మిగతారాష్ట్రాలు కూడా రుణగ్రస్తద్రవ్యవిధానం చూపి పన్నులుతగిలించడం నేర్చుకొన్నాయి. ఇది ప్రజల నెత్తిన అధికభారం మోపుతూంది. ఆర్థికశాఖ జేబుదొంగల మనస్తత్వం అలవరచుకొంది. వాళ్ళలాగే సాధారణప్రజల జేబులు తెడమడం ప్రారంభించింది.

"ప్రభుత్వం ఆదాయం పెంచుకోడానికై పెట్టుబడుల లాభాలపన్ను వేయాలి. ప్రభుత్వ పరిశ్రమలరంగం విస్తరింపచేయాలి. విదేశాలలోనూ, దేశంలోనూ అప్పులకు ప్రయత్నించాలి. ఆదాయం వచ్చే ఇతర మార్గాలు కూడా చూసుకోవాలి.

"విదేశీ పరిశ్రమలను జాతీయం చేయడంవలన ఆదాయం పెరుగుతుంది. విదేశీ భీమాకంపెనీల వ్యాపారంతో సహా భీమా వ్యాపారాన్ని జాతీయం చేశాను. సంతోషం. మొదటినుంచీ మేం చెప్తున్న దిదే. ఇప్పటికేనా దాని బాగోగులు గ్రహించడం మేలు. స్వంత సంపదలమీద కూడా పన్ను వేయాలి. బ్యాంకుల ద్వారా డబ్బు చేరనివ్వడాన్ని నిలపాలి. రాజభరణాలు ఆపాలి.

"ప్రభుత్వం రుణగ్రస్తద్రవ్య విధానం స్వీకరించడం దుస్సాహసం. వీటినుంచి చివరకు బయటపడ్డంకష్టం. అసలు ఆర్థికవిధానమే దెబ్బతిని పోతుంది."

గ్రామీణప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు తయారుచేయకపోతే గ్రామీణ ప్రజలు ఉత్సాహపరచలేరని శ్రీ ఆర్. ఎం. దేశముఖ్ (కాం) అన్నారు.

వెనకబడిన ప్రాంతాలలో పరిశ్రమల్ని వృద్ధిపొందించాలని శ్రీ చందులాల్ పరియూ (కాం) అన్నారు. ఓ పదేళ్ల పాటు విద్యాశాఖ నంతనూ కేంద్రం నిర్వహించాలని శ్రీమతి సీతాపరమానంద్ అన్నారు.

నంద్యాల వద్ద లారీ బోల్తా

బియ్యం బస్తాలకిందపడి అయిదుగురి దుర్మరణం

నంద్యాల, మార్చి 6

నిన్నరాత్రి సుమారు 10½ - 11½ గంటలమధ్య ఎ. డి. డి. నంబరు 653 లారీ కడప నుండి నందికొట్కూరు వెళ్ళుతూ నంద్యాల సమీపంలో కడప-కర్నూలు రోడ్డులో 178/1 నంబరు మైలురాయివద్ద బోల్తాపడింది. లారీలో 13 బియ్యం బస్తాలు, 38 మంది కూలీలు వున్నారు. లారీ తలక్రిందులై పడినవెంటనే బస్తాలక్రింద, లారీక్రింద పడి 5 గురు చనిపోయారు. చనిపోయినవారిలో నలుగురు పురుషులు, ఒక స్త్రీ, వున్నారు. 29 మందికి గాయాలు తగిలినవి. వారు స్థానిక ఆస్పత్రికి చేర్చబడి చికిత్స తీసుకొంటున్నారు. డ్రైవరుకు, క్లీనరుకు స్వల్పగాయాలు తగిలినవి. ప్రమాదం జరిగినప్పుడు లారీయజమాని లారీలో వున్నాడు. అతనికి గాయాలు తగులలేదు.

లారీలో వచ్చిన కూలీలు కడప, రాజంపేట, నందలూరు ప్రాంతాలకు చెందినవారు. కడప-కర్నూలు కాలువ చురమ్మతు పనులు చేయడానికై వెళ్ళుతుండగా యీ ప్రమాదం సంభవించింది. ప్రమాదం జరిగిన వెంటనే సమీపమందున్న నూనెపల్లె గ్రామస్థులు అచ్చటికి వెళ్ళి, వారికి ప్రథమ చికిత్స ఏర్పాట్లు చేశారు. పోలీసు అధికారులు ప్రమాద స్థలానికి వెళ్ళి పంచాయితీనామా చేశారు. లారీడ్రైవరును అరెస్టుచేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గూడూరు భూస్వామి దురంతం

మామకోట, మార్చి 5

వరంగలుజిల్లా మామకోటతాలూకా గూడూరు భూస్వామి రావుల పుల్లారెడ్డి గతనెల 27 వ తేదీన చెలుమల లక్ష్మీనరసయ్యగారింటిపై గూండాలతో దాడిచేసి లక్ష్మీనరసయ్యగారిని తీవ్రంగాకొట్టాడు.

శ్రీ లక్ష్మీనరసయ్యగారు స్థానిక పంచాయితీ ఎన్నికల్లో పైభూస్వామికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్న కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మోరం వెంకటాద్రికి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు.

ఆంధ్రప్రభుత్వ ప్రెస్, కర్నూలు

టెండరు నోటీసు

6/16 గ్రేడ్‌గల మానో మెటల్ 5 టన్నులు, మరియు 3/13 గ్రేడ్‌గల లిథో మెటల్ 5 టన్నులు, కర్నూలులోనున్న ప్రభుత్వ ప్రెస్ వారికి యస్. ఒ. ఆర్. కర్నూలు నకు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు, ప్రభుత్వ ప్రెస్, సూపరింటెండెంటు గారిచే కోరబడుచున్నవి. టెండర్లు, స్పష్టంగా సీల్డు చేయబడిన కవరులలో వుంచి, "ప్రభుత్వ ప్రెస్, కర్నూలు వారికి మానో మరియు లిథో మెటల్సు సప్లయిచేయుటకు టెండర్లు" అని పైన వుదహరించి, సూపరింటెండెంటు, ప్రభుత్వ ప్రెస్, కర్నూలు అనే అడ్రసు చేయవలెను. ది 17-3-1956 మధ్యాహ్న 3 గంటలలోగా పైవారికి టెండర్లు అందేటట్లు రిజిస్టర్డ్ టపాలోనే పంపవలెను.

సూపరింటెండెంటు

బడ్జెట్ రహస్యాల వెల్లడిపై మళ్ళీ ప్రజాసభలో ప్రశ్నలు

ఈ సమస్యపై ప్రభుత్వ వైఖరి సరిగా లేదని ప్రతిపక్ష సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 6

శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, లంక సుందరంగార్లు వాయిదా తీర్మానాలను ప్రతిపాదించకముందే బడ్జెట్ రహస్యాలు బొంబాయిలో బయటపడిన విషయాన్ని ఆర్థికమంత్రి సభవారికి ఎందుకు తెలియజేయ లేదనీ, 29 వ తేదీన తనకు బొంబాయిలో ఈ విషయం తెలిసిన వెనువెంటనే మంత్రి శ్రీ యస్. సి. షా కేంద్ర ప్రభుత్వానికి ఎందుకు తెలియపరచలేదనీ నేడు ప్రజాసభలో ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వాన్ని నిర్దయీస అడిగారు.

బడ్జెట్ రహస్యాలు వెల్లడైన సమస్యపై ప్రభుత్వం సరిగా వ్యవహరించలేదని నేడు 40 నిముషాలపాటు తీవ్రమైన విమర్శన సాగింది.

ప్రజాసభలో వాయిదాతీర్మానాలను ప్రతిపాదించినప్పుడు చెప్పని కొత్తవిషయాలు రాజ్యసభలో శ్రీ దేశముఖ్ చెప్పడం సభవారి హక్కులకు భంగం కలిగించడం కాదా అనే మరొక సమస్యను కూడా నేడు సభ్యులు లేవదీశారు.

సభ్యులుచేసిన ఆరోపణలకు ఆర్థిక మంత్రి శ్రీ దేశముఖ్ సమాధానం చెపుతూ ఈ వ్యవహారాలన్నిటినీ కప్పిపుచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఎంతమాత్రమూ లేదన్నారు. ఇక శ్రీ యస్. సి. షా ఫిబ్రవరి 29 వ తేదీనే టెలిఫోనుద్వారా తనకు బొంబాయిలో తెలిసిన సమాచారాన్ని ఢిల్లీకి ఎందుకు తెలపలేదన్న ప్రశ్నకు సమాధానం చెపుతూ ఇలాఅన్నారు:

బడ్జెట్ రహస్యాలు బయటపడిన విషయం శ్రీ షాకు సాయంత్రం సుమారు అయిదుగంటలకు తెలిసింది. సరిగా అదేసమయానికి నే నిక్కడ సభవారికి బడ్జెట్‌ను సమర్పించుతున్న విషయంమీకు తెలిసినదే. పూర్తిబడ్జెట్ ఏ ఒక్క మంత్రికీ తెలియదని మీరు గుర్తించాలి. ఆదాయంపన్నుకు సంబంధించిన మంత్రికి ఆ యనకు సంబంధించిన విషయాలు మాత్రమే తెలుస్తాయి. ఎగుమతి దిగుమతి సుంకాలకు సంబంధించిన మంత్రికి ఆ విషయం మాత్రమే తెలుస్తుంది. అలాగే యితర మంత్రులు విషయం కూడా.

ప్రతిపాదనలన్నీ ఏ మంత్రికీ తెలియవు

మరొకవిషయం: నేను ఎలాంటి ప్రసంగం చేస్తానో మంత్రులెవరికీ తెలియదని కూడా నేను చెప్పగలను. చివరికి ప్రధానమంత్రికి కూడా తెలియవు. ఆర్థిక మంత్రిత్వశాఖలోని కొద్దిమంది ఆఫీసర్లకు మాత్రమే నా ప్రసంగంలోని అంశాలు తెలుస్తాయి. అలాగే జాయింటు సెక్రటరీ గదిలో కూర్చునే టైపిస్టుకు తెలుస్తుంది. బడ్జెట్‌ను హిందీలోకి అనువదించే వ్యక్తికికూడా తెలుస్తుంది. నాకు జ్ఞాపకం వున్నంత వరకూ నా ప్రసంగం మొదటి ప్రూఫ్ కాగితం 19 వ తేదీన పంపించాను.

వాయిదా తీర్మానాలపై ప్రధాన మంత్రి మాట్లాడినప్పుడు అన్ని విషయాలను తెలుసుకొనేందుకు ఆయనకు వ్యవధిలేదు. బడ్జెట్ ప్రతిపాదనలు బయటపడినట్లున్నదని మాత్రమే ఆయనకు నేను చెప్పాను.

బొంబాయిలో అమ్మబడినాయన్న ప్రతిని పరిశీలించితే అది నా ప్రసంగం మొదటి ప్రూఫ్‌నుండి తీసుకొన్నట్లుగా కనబడుతుంది. దీనిపై ఏమి చర్య తీసుకోవాలన్న విషయాన్ని గురించి చర్చించాము. ప్రధానమంత్రి తాను ప్రకటన చేస్తానన్నారు. ప్రారంభదశలోనే ప్రతిపాదనలు బయటపడినట్లున్నదని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. అమాటలకు వేరువేరు అర్థాలను చెప్పుకోవచ్చు. అసలు ప్రతిపాదనలను రూపొందించేటప్పుడే-యింకా అంతిమ నిర్ణయాలుతీసుకోకుండా వున్నప్పుడే-ఎవరికైనా అవి దొరికి వుండవచ్చు. దాని వివరాలను తెలుసుకునేందుకు నాకు వ్యవధి లేకపోయింది.

అందువలన రాజ్యసభలో ఈ సమస్య ప్రస్తావనకు వచ్చినప్పుడు దీనిపై ఎలాంటి అపోహలు లేకుండా చేయాలని అనుకొన్నాను. అందువలన ప్రధానమంత్రి చెప్పినదానినీ, ఆయన ఉద్దేశించిన విషయాన్నీ నేను వివరించాను.

సభాహక్కులకు భంగంబట్టిందనే సమస్యను డాక్టర్ లంక సుందరం లేవనెత్తారు. దానిని శ్రీ హెచ్. వి. కామత్, గురుపాదస్వామి, సర్దార్ హుకుమ్‌సింగ్, ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీలు బలపరిచారు. ప్రొఫెసర్ ముఖర్జీ మాట్లాడుతూ "ఈ వ్యవహారాలన్నింటినీ ప్రభుత్వం కప్పిపుచ్చాలని చూస్తున్నట్లు కనబడుతున్నదని" అన్నారు.

బడ్జెట్ రహస్యాలు బయటపడిన విషయానికి సంబంధించిన సమాచారం ప్రజాసభకు అందజేసి వుండవలసిందా లేక రాజ్యసభకు అందజేసి వుండాలా అన్న విషయాన్ని గురించి తరువాత పరిశీలించబడుతుందని డిప్యూటీస్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ చెప్పారు.

విజయనగరం-గోపాలపట్నంల మధ్య జంటమార్గం

కర్నూలు, మార్చి 6

విజయనగరం - గోపాలపట్నంల మధ్య జంట రైలు మార్గాన్ని నిర్మించే విషయం రైల్వే అధికారుల ఆలోచనలో వుందని మంత్రి శ్రీ గౌతు లచ్చన్నగారు నేడు శాసనసభలో తెలియజేశారు.

వాల్తేరు-గోపాలపట్నంల మధ్య ఈవరకే జంట రైలు మార్గం వేయబడిందన్నారు.

జనవరి కల్లోలాలలో రైల్వేలకు నష్టం

న్యూఢిల్లీ, మార్చి 5

జనవరినెలలో వచ్చిన ఆంధ్రగోదావరులలో రైళ్ళు ఆగిపోవడం, లైన్లు చెడిపోవడం వలన రమారమి రైల్వేలకు 40 లక్షల రూపాయలు నష్టం వచ్చినట్లు రాజ్యసభలో రైల్వే ఉపమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ ఒక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

భారతదేశ విదేశ వ్యాపారంలో అభివృద్ధి

వ్యాపారధోరణులలోకూడా కొత్తమార్పులు

న్యూఢిల్లీ, మార్చి 4

1954 లోకన్న 55 లో భారతదేశం విదేశాలతో సాగించిన వ్యాపారం 69 కోట్లరూపాయలది ఎక్కువయింది.

దేశంలో ఉత్పత్తి ఎక్కువ కావడమూ, విదేశాలనుంచి యంత్రసామగ్రులు తెప్పించుకోవడమూ ఈ పెరుగుదలకు కారణం.

1955 లో 604 కోట్ల రూపాయల సరుకు ఎగుమతి చేయబడింది. రు.644 కోట్ల సరుకుదిగుమతి అయింది. మొత్తం ఇచ్చి పుచ్చుకోడాలలో నికరం 58 కోట్లు నష్టంవచ్చే, ఈ ఏడాది 40 కోట్లు మాత్రమే లోటు వచ్చింది.

ఆహారధాన్యాలు, ముడిపత్తి,ఖనిజ తైలాలు, పత్తి మొదలయిన వాటి దిగుమతులు తగ్గాయి. ఇవి మన దేశంలోనే వుత్పత్తి ఎక్కువవడంచేత తక్కువగా దిగుమతి చేసుకోన్నాం. యంత్రసామగ్రులు,లోహాలు, కాస్టు, ముడిజనపనార మొదలయినవాని దిగుమతులు ఎక్కువయ్యాయి.

మనదేశంలోనే నూనెశుద్ధి కర్మాగారాల్ని నిర్మించి, ఉత్పత్తిని ప్రారంభించడంతో పెట్రోలియం మొదలయినవి విదేశాలనుంచి వెనుకటంతగా తెప్పించుకోవలసిన అవసరం లేదు. పైగా కొద్దిరోజుల్లో ఖనిజ తైలాలను ఎగుమతి చేయడానికి భారత ప్రభుత్వం అనుమతించింది.

గోగునారసంచులు, ఇతరవస్తువుల ఉత్పత్తిపెంగి, ఎగుమతిఅవుతూండడం చేత ముడినార తెప్పించడం అవసరం అయింది.

మనదేశంనుంచి ఎగుమతిచేయబడే సరుకులలో గోగునార వస్తువులే అధిక ధనం తెస్తున్నాయి. దాని తర్వాతనే తేయాకు, బట్టబూను, వనస్పతి నూనెల ఎగుమతి బాగా పెరిగింది. అలాగే ముడిపత్తీ, లక్కా, మాంగనీస్ ఎగుమతులు కొంచెం తగ్గాయి.

వ్యాపార ధోరణిలోకూడా మార్పు వచ్చింది. ఇప్పటికీ అమెరికా, బ్రిటనులతోనే మన విదేశీ వ్యాపారం ఎక్కువగా సాగుతూంది. అయినా ఇండియాతోడి వ్యాపారంలో వాటి వాటా తక్కువయింది. ఇంగ్లండుతో వ్యాపారం నూటికి 31.3 నుంచి 27.4 వంతులకు తగ్గింది. అలాగే అమెరికాతో 15.2 నుంచి 14.8 కు తగ్గిం